
## వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి జయంతి ఉత్సవం

16లో...




# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 12, మే 2025 16 పేజీలు


# లోడింగ్ అన్‌లోడింగ్‌లో తిప్పలు





2లో..

* హమాలీల కొరతతో నిల్చిన దిగుమతులు * తూకాల కోసం అన్నదాతలకు తప్పని నిరీక్షణలు * మందకోడిగా సాగుతున్న తూకాలు

ప్రభాతవార్త -భువనగిరి

లోడింగ్.. అన్‌లోగిండ్‌లో అన్నదాలకు తిప్పలు తప్పడం లేదు. తూకం వేసిన ధాన్యం ఎగుమతి చేయడం ఒకవైపు అయితే ఎత్తిన ధాన్యంను మిల్లుల వద్ద దిగుమతికి నోచుకోక లారీలు మిల్లుల వద్ద నిల్చిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనంతటికి ప్రధాన కారణం హామాలీల కొరతనే. తూకాలు వేసుకోవడానికి రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో నిరీక్షణలు చేయాల్సిన దుస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా అందులో 124 ఐకెపి, 237 పిఎసిఎస్, మరో 14 ఎఫ్‌పిఓల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 20024 మంది రైతుల నుంచి 1,73,469 మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంచాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో 7334 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లులకు ఎగుమతి చేయాల్సి ఉంది. కొనుగోలు సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హామాలీల కొరత కొట్టొచ్చినట్లు కన్పిస్తుండటంతో ఆగుతూ..

# అర్ధాంతరంగా ఆగిన భవన నిర్మాణాలు



- అద్దె భవనాల్లో కొనసాగుతున్న పంచాయతీ నిర్వహణలు
- హస్తవ్యస్తంగా కొనసాగుత్ను నిర్వహణ

2లో...

గుండాల, ప్రభాతవార్త :

పరిపాలన సౌలభ్యంలో భాగంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న పంచాయతీలకు పక్కా భవనాలు మంజూరు చేసిన నిధుల లేమితో అసంపూర్తిగానే అర్ధాంతరంగా ఆగిపోయాయి. కొండంత ఆశయంతో పల్లె ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించాలనే బృహత్కర లక్ష్యంతో అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలని లక్షల రూపాయలు మంజూరు చేసిన చేసిన పనులకు బిల్లులు రాక గుత్తేదారులు పనులు చేయడానికి ముందుకు రావడం లేదు.

# పర్యాటక ప్రాంతాల్లో పర్యటన



2లో..

- యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం సందర్శన
- నేడు నాగార్జునసాగర్, 15న యాదగిరిగుట్ట, భూదాన్ పోచంపల్లి కి రానున్న ప్రపంచ సుందరి పోటీదారులు
- భూదాన్ పోచంపల్లి లో ఇక్కత్ చీరల పరిశీల
- బుద్ధ పూర్ణిమ వేడుకల్లో పాల్గొననున్న సుందరీమణులు
- నేడు నాగార్జునసాగర్ లో వెయ్యి మందితో పోలీసు బందోబస్తు
- ఎస్పీ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

# అలంకార ప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణాలు



* అనువైన స్థలంలేక వెలవెలబోతున్న వైనం
* దుర్వినియోగమైన లక్షల రూపాయలు

2లో...

రామన్నపేట, మే 11 ప్రభాతవార్త

ప్రభుత్వ లక్ష్యం గొప్పదే అయినా దాన్ని అమలు చేయడంలో స్థానిక అధికారులు ముందుచూపు దోరణి కరువవ్వడంతో రూ.లక్షల ప్రజా ధనం నిరుపయోగంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కాని నాటి అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ లక్ష్యం బూడిదలో పోసిన పన్నీరులాగ నీరుగారిపోయింది. వివరాల ప్రకారం రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామాల్లో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

## పర్యాటక ప్రాంతాల్లో పర్యటన

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రపంచ సుందరి పోటీలు శనివారం హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమయ్యాయి. 22 రోజులపాటు హైదరాబాదులో ఈ పోటీలు జరుగుతాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మొదటిసారిగా మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి. 109 దేశాలకు చెందిన సుందరిమణులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పోటీలు జరుగుతున్నాయి. గత రెండు మాసాలుగా ఏర్పాట్లు చేశారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్ పర్సన్ జూలియా మార్లే ఈ నెల 2 న హైదరాబాద్ కు వచ్చి ఏర్పాట్ల లో నిమగ్నమైంది. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు పలువురు ప్రముఖులు ఈ పోటీల ప్రారంభోత్స వానికి హాజరయ్యారు. ఈనెల 31న పోటీలు ముగుస్తాయి. అదే రోజు హైటెక్స్ లో గ్రాండ్ ఫినాలే జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రసిద్ధ ఆలయాలను సుందరిమణులు పలువురు బృందాలుగా ఏర్పడి సందర్శించనున్నారు. అందులో భాగంగానే ఈనెల 12న నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్, ఈనెల 15న యాదాద్రి భువనగిరి జిల్లా లోని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని, అదేవిధంగా భూదాన్ పోచంపల్లి సందర్శించనున్నారు. ఈ మేరకు పర్యాటక శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 12న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న సుందరిమణులు హైదరాబాదు నుంచి బయలుదేరి నల్లగొండ జిల్లా చింతపల్లి సమీపంలోని వెంకటంపేట స్టేజి వద్ద వెల్లంకి అతిథి గృహం గృహంలో కొంతసేపు గడుపుతారు. ఆ తర్వాత నాగార్జునసాగర్ చేరుకుంటారు. నాగార్జునసాగర్ లోని విజయ విహార్ వెనక భాగంలో సాగర తీరాన అర్థగంట పాటు ఫోటోషూట్ ఉంటుంది. ఆ తర్వాత బుద్ధవనం చేరుకుంటారు. ఈనెల 12న బుద్ధ పూర్ణిమ కావడంతో బుద్ధుడి పాదుకల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడ నుంచి మహా స్థూపం వద్దకు చేరుకొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించి గిరిజనుల నృత్యాన్ని చూస్తారు. మహా స్థూపం కు సంబంధించి చరిత్రను సుందరిమణులకు తెలియజేస్తారు. అదేవిధంగా మహాస్థూపంలోని అష్టబుద్ధుల వద్ద క్యాండిల్స్ వెలిగించి రెండు మూడు నిమిషాలు ధ్యానం చేస్తారు. బుద్ధ జయంతి గురించి తెలుసుకుంటారు. అనంతరము జాతర పార్కు కు చేరుకొని బుద్ధుడు చరిత్ర తెలంగాణ బుద్ధిజం బౌద్ధ మత విశేషాలు తెలుసుకుంటారు. అక్కడే బుద్ధ చరిత్రపై డ్రామా ఉంటుంది. ఆ తర్వాత రాత్రి భోజనం చేసుకొని హైదరాబాదు వెళ్తారు. నేడు నాగార్జునసాగర్ కు ప్రపంచ సుందరిమణులు వస్తున్న నేపథ్యంలో నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. భద్రాచలం భాగంగా బాంబు స్క్వాడ్ , డాగ్ స్క్వాడ్ , ఏరియా డామినేషన్ బృందాలచే విస్తృత తనిఖీలు నేడు నాగార్జునసాగర్ లో వెయ్యి మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రపంచ సుందరిమణుల బుద్ధవనం సందర్శన ప్రాంతాలలో డ్రోన్లపై నిషేధం ఆజ్ఞలు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ జారీ చేశారు. తిరిగి ఈనెల 15న సాయంత్రం సమయంలో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి రానున్నారు. కొండపైన ఉన్న అతిథి గృహానికి చేరుకోగానే కలెక్టర్ ఆలయ ఈవో సుందరిమణులకు స్వాగతం పలకనున్నారు. ఆ తర్వాత తూర్పు మాడవీధిలో ఉన్న అఖండ దీపారాధన వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో భజన కోలాట బృందాలు కూచిపూడి భరతనాట్యం కళాకారుల స్వాగతం నడుమ వారు తూర్పు ద్వారం నుండి తిరువీధుల్లో నడుస్తారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలుకుతారు. ఆలయంలోకి వెళ్లి ఆంజనేయస్వామి, గండబేరుండ నరసింహస్వామిని దర్శించుకుంటారు. స్వర్ణ ధ్వజ స్తంభానికి గర్భాలయంలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఆండాల అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సువర్ణ పుష్పార్చన ఉత్సవమూర్తుల వద్ద అష్టోత్తర పూజల్లో పాల్గొంటారు. వేద పండితుల ఆశీర్వాదం తీసుకుంటారు. ఆ తర్వాత ఆలయం నుంచి బయటికి వచ్చి అతిథి గృహానికి చేరుకుంటారు. సుందరిమణులకు ప్రసాద వితరణ నిమిత్తం ఆలయ అధికారులు ప్రత్యేక ప్రసాదాన్ని తయారు చేయిస్తున్నారు. స్వామివారి లడ్డు పులిహోర ప్రసాదంతో పాటు పొంగలి తదితర ప్రసాదాలను తయారు చేయించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అతిథి గృహంలోనే వారికి ప్రసాదాలను అందజేయనున్నారు. సుందరిమణుల రాక నేపథ్యంలో ఆలయ ప్రాంగణము మామిడి తోరణాలతో అలంకరించనున్నారు. విద్యుత్ దీపాల కాంతిలో ఆలయం మెరిసేలా చర్యలు తీసుకుంటున్నారు. భారతదేశము పాకిస్తాన్ దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో సుందరిమణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తూ పోలీస్ శాఖ బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తుంది. ఈనెల 15న ప్రపంచ సుందరిమణులు యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లికి చేరుకుంటారు. సాయంత్రం సమయంలో వారు అక్కడికి చేరుకుని టూరిజం శాఖ రూపొందించిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం పోచంపల్లి ఇక్కత్ చీరల ప్రాముఖ్యతను తెలుసుకుంటారు. ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఐక్యరాజ్యసమితిలోని ఒక కౌన్సిలైన యునెస్కో తో ఉత్తమ పర్యాటక గ్రామంగా అంతర్జాతీయ అవార్డు పొందింది భూదాన్ పోచంపల్లి. ఇక్కత్ చీరలు ప్రతి చోట కనిపించేలా ఏర్పాటు చేస్తున్నారు. భూదాన్ పోచంపల్లి చేరుకోగానే టూరిజం శాఖ ఆధ్వర్యంలో మహిళలు కోలాటాలతో స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ టెర్రకోట్ కుండలు ముగ్గుల్లో అలంకరించగా వాటిని సుందరిమణులు పరిశీలిస్తారు. మెహందీ వేయడాన్ని కూడా చూస్తారు. మ్యూజియం లోపల చేనేత మగ్గాలపై వస్త్రాలను తయారు చేయడాన్ని ఆసక్తిగా పరిశీలిస్తారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మను తిలకించి బతుకమ్మలను పేర్చుతూ పాటలు పాడుతారు. ఆ తర్వాత హంపి థియేటర్కు వెళ్లి వివిఐపీలతో కార్యక్రమాలను చూస్తారు. ఇండో వెస్ట్రన్ ఇక్కత్ వస్త్రాలతో మోడల్స్ నిర్వహించే ర్యాంపు వాక్ ను తిలకిస్తారు. చేనేత స్టాల్సును పరిశీలించేటప్పుడు వాటి యొక్క ప్రాధాన్యతను ఎలా తయారు చేస్తారు తదితర అంశాలను సుందరిమణులకు వివరిస్తారు. భూదాన్ పోచంపల్లి లో రెండో ప్రధాన ద్వారం వద్ద ప్రాబ్ అలంకరించిన తీరును పరిశీలించిన అనంతరం హైదరాబాదు వెళ్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చారిత్రాత్మక ప్రాంతాలుగా పేరుగాంచిన నాగార్జునసాగర్, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం, భూదాన్ పోచంపల్లికి సుందరిమణులు వస్తుండడంతో అధికారులు ఏర్పాట్లు చేస్తుండడంతో పాటు పలువురు వారిని చూసేందుకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. హైదరాబాదులో ప్రారంభమైన అందాల పోటీలో 109 దేశాల సుందరిమణులు పాల్గొన్నారు. వీరిని ఖండాల వారిగా నాలుగు బృందాలుగా విభజించారు. మొదట తెలంగాణకు చెందిన ఒక్కో సాంప్రదాయ కళాబృందం ప్రదర్శన ఇవ్వగా ఆ తర్వాత ఒక్కో బృందం చొప్పున సుందరిమణులు స్టేడియంలోకి వచ్చి పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరి బృందంలో భాగంగా మిస్ ఇండియా వరల్డ్ నందిని గుప్తా వచ్చినప్పుడు స్టేడియం చప్పట్లు ఈలలు, కేరింతలతో మార్మోగింది. గోపిక వస్త్రధారణతో నందిని గుప్తా స్టేడియంలోకి వచ్చారు. వేషధారణకు తగ్గట్టు తన పరిచయంలో భాగంగా కపంతో వెన్న చిలికే అభినయంతో రావడం గమనించదగ్గ విషయం. మిస్ వరల్డ్ 72వ ఎడిషన్ పోటీలు హైదరాబాద్ కేంద్రంగా మొదటిసారిగా నిర్వహించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు.

## అలంకార ప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణాలు

### అనువైన స్థలంలేక వెలవెలబోతున్న వైనం

### దుర్వినియోగమైన లక్షల రూపాయలు

*రామన్నపేట, మే 11 ప్రభాతవార్త*

ప్రభుత్వ లక్ష్యం గొప్పదే అయినా దాన్ని అమలు చేయడంలో స్థానిక అధికారులు ముందుచూపు దోరణి కరువవ్వడంతో రూ.లక్షల ప్రజా ధనం నిరుపయోగంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కాని నాటి అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ లక్ష్యం బూడిదలో పోసిన పన్నీరులాగ నీరుగారిపోయింది. వివరాల ప్రకారం రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామాల్లో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, సామాగ్రికి, నేమ్‌బోర్డులకు నిధులు కావాల్సి ఉండగా కేవలం నేమ్‌బోర్డులకు మాత్రమే ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ముందుగా ఈ ప్రాంగణాల ఏర్పాటుకు స్థలం కేటాయించడంలో అప్పటి మండలస్థాయి అధికారులు శ్రద్ధ పెట్టకపోవడంతో అవి ఇప్పుడు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. క్రీడలకు అనువైన స్థలం కేటాయించకపోవడంతో క్రీడాకారులు ఎవ్వరూ వీటిపై పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదు. దీంతో ఈ ప్రాంగణాలు మందుబాబులకు అడ్డాగా తయారై, అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని పలువురు క్రీడాకారులు నేటికీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో తెలంగాణ క్రీడా ప్రాంగణం అనే పేరుతో వాటికి కేటాయించ ఆయా స్థలాల్లో నాటించారు. ఈ ఒక్కొక్క నేమ్‌బోర్డుకు 40వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేశారు. ఈ క్రీడాప్రాంగణాలకు కేటాయించిన స్థలాలు పూరికి దూరంగా క్రీడలకు అనువుగాలేని వాటిని కేటాయించడమే కాకుండా గత ప్రభుత్వం పూర్తి నిధులు మంజూరు చేయకుండా వాటిని అలాగే అసంపూర్తిగా నిలిపి వేసింది. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ క్రీడాప్రాంగణాల పట్ల దృష్టిపెట్టి గ్రామీణ క్రీడాకారులను వెలికితీయాలని పలువురు క్రీడాకారులు కోరుతున్నారు.

## అర్ధాంతరంగా ఆగిపోయిన భవనాలు నిర్మాణాలు

### -అద్దె భవనాల్లో కొనసాగుతున్న పంచాయతీ నిర్వహణలు

### -హస్తవ్యస్తంగా కొనసాగుత్ను నిర్వహణ

*గుండాల, ప్రభాతవార్త :*

పరిపాలన సౌలభ్యంలో భాగంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న పంచాయతీలకు పక్కా భవనాలు మంజూరు చేసిన నిధుల లేమితో అసంపూర్తిగానే అర్ధాంతరంగా ఆగిపోయాయి. కొండంత ఆశయంతో పల్లె ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించాలనే బృహత్కర లక్ష్యంతో అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలని లక్షల రూపాయలు మంజూరు చేసిన చేసిన పనులకు బిల్లులు రాక గుత్తేదారులు పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికి అనేక గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు లేకపోవడంతో గత ప్రభుత్వం పక్కా భవనాల నిర్మాణాలకు లక్షల మంజూరు చేసినా కొన్ని భవనాలు నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిపోతే మరికొన్ని భవనాలు శిలాఫలకాలకే పరిమితం అయ్యాయి. మండలంలోని నూనెగూడెం, మరిపడగ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో నిర్మించతలపెట్టిన గ్రామపంచాయతీ నిర్మాణం పనులు శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి. అదే పెద్ద పడిశాల గ్రామంలో 8 యేండ్ల గడిచిపోతున్నా నిధుల లేమితో అర్ధాంత రంగా అసంపూర్తిగా ఆగిపోయింది. ఇదే పరిస్థితి మండలంలోని పాచిల్ల, బురుజుబావి గ్రామాల్లో నెలకొంది. వాస్తవంగా అరకొర సౌకర్యాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మిం చడానికి లక్షల రూపాయలు మంజూరు అయిన అధికారుల అలసత్వంతో నిధులు చేసిన పనులకు అందకుండా పోవడంతో యేండ్లు గడిచిపోతున్నా నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అరకొర సౌకర్యాల నడుమ పరిపాలన కొనసాగిస్తున్న గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించడంతో నిధుల లేమితో అసంపూర్తిగా ఆగిపోయిన భవనాలకు అదనపు నిధులు మంజూరు చేసి పనులకు వేగవంతం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# లోడింగ్.... అన్‌లోడింగ్‌లో తిప్పలు

*ప్రభాతవార్త -భువనగిరి*

లోడింగ్.. అన్‌లోగిండ్‌లో అన్నదాలకు తిప్పలు తప్పడం లేదు. తూకం వేసిన ధాన్యం ఎగుమతి చేయడం ఒకవైపు అయితే ఎత్తిన ధాన్యంను మిల్లుల వద్ద దిగుమతికి నోచుకోక లారీలు మిల్లుల వద్ద నిల్చిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనంతటికి ప్రధాన కారణం హమాలీల కొరతనే. తూకాలు వేసుకోవడానికి రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో నిరీక్షణలు చేయాల్సిన దుస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా అందులో 124 ఐకెపి, 237 పిఎసిఎస్, మరో 14 ఎఫ్‌పిఒల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 20024 మంది రైతుల నుంచి 1,73,469 మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంచాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో 7334 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లులకు ఎగుమతి చేయాల్సి ఉంది. కొనుగోలు సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత కొట్టొచ్చినట్లు కన్పిస్తుండటంతో ఆగుతూ.. సాగుతూ.. తూకాలు కొనసాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు, ఆత్మకూర్, మోత్కూర్, గుండాల, అడ్డగూడూరు, మోటకొండూరు, వలిగొండ, రామన్నపేట తదితర మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో తూకాలు జరుగకపోతుండటంతో రోజుల తరబడి ధాన్యం రాసుల వద్దనే రైతులు జాగారాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. తూకం వేసి మిల్లుల వద్దకు వెళ్లిన ధాన్యం బస్తాలు దిగుమతికి నోచుకోక రోజుల తరబడి వాహనాలు మిల్లుల వద్దనే నిల్చిపోతుండటంతో లారీల కొరత కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. ఇదిలా ఉండగా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు తూకాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, అదనపు రెవిన్యూ కలెక్టర్‌తో పాటు సివిల్ సప్లై డిఎం, జిల్లా సహకార శాఖ అధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా కొంత మంది కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మాత్రం తూకాలు మందకొడిగా నిర్వహిస్తుండటంతో అనేక కొనుగోలు కేంద్రాల్లో తూకాల కోసం ఎదురు చూస్తున్న ధాన్యపు రాశులే దర్శనమిస్తున్న సంఘటనలు జిల్లాలో లేకపోలేదు. కాగా కొన్ని మండలాల్లో ధాన్యం తూకం వేయడానికి గన్నీ బ్యాగులు లేకపోవడంతో ఐకెపి, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల చుట్టూ ప్రదర్శనలు చేయాల్సిన దుస్థితి నెలకొన్నా గన్నీ బ్యాగుల కొరతను పరిష్కరించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా, తూకాలను సకాలంలో వేసి మిల్లులకు ఎగుమతి చేసి అన్నదాతల్లో నెలకొన్న ఆందోళనకు ఏ మేరకు చెక్ పెడతారో వేచి చూడాల్సిందే.

## మురళి నాయక్‌కు ఘన నివాళ్లు



చౌటుప్పల్, మే 11 ప్రభాతవార్త

భారత దేశ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ సైనంతో విరోచితంగా పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్‌కు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళ్లు అర్పించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ జెండాను రోడ్డుపై వేసి కాళ్లతో తొక్కుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ కో-ఆర్డినేటర్ గోగు రవి, సంతోష్, ఇమ్మడి ఈశ్వర్, ఉదయ్, వివేక్, దిలీస్, నరేష్, బాలు, గణేష్, భాస్కర్, అఖిల్ తదితరులున్నారు.

## గ్రంథాలయానికి స్టడీ మెరిటీరియల్స్, పుస్తకాల అందజేత



సంస్థాన్‌నారాయణపురం, మే 11 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన తడకమల్ల శ్రీనివాస్ దంపతులు ప్రజాకవి కాళోజి గ్రంధాలయానికి 150 పుస్తకాలను, పోటీ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్‌ను గ్రంధాలయ ఉపాధ్యక్షులు గజవెల్లి భాస్కర్‌గుప్తాకు ఆదివారం అందజేశారు. గ్రంధాలయానికి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్‌ను అందించిన శ్రీనివాస్ దంపతులను గ్రంధాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అన్నదాతల పొట్టకొడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఖానాపురం, మే 11, ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోలపట్టి రైతుల పొట్టకొడుతున్నారని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గతంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అర్హత గల సొసైటీల ద్వారా, ఎఫ్‌పివో పరపతి సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించడం జరిగిందని కానీ నేడు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు వారంలో సంఘం పేరు పెట్టి స్థానిక ఎమ్మెల్యే దొంతి సిఫారసు లెటర్‌తో జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి కొనుగోలు సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారని అందుకు నిదర్శనం నిన్న జరిగిన ఐదుగురు బాలుతండా రైతుల వరి ధాన్యంను సెంటర్ ఇంచార్జిలు నలుగు కిలోలు అదనంగా తూకం వేసినట్టుగా బలవంతం పెట్టి సంఘం లెటర్ హెడ్‌పై 44 కిలోలకు బలవంతంగా రైతుల ద్వారా సంతకాలు పెట్టించుకున్నారని, ఈ విషయంపై తండాలోని స్థానిక రైతులు న్యాయం జరగాలని మమ్మల్ని సంప్రదించడం కాంగ్రెస్ నాయకుల మోసాలకు నిదర్శనమని అన్నారు. ఈ విషయంపై విచారణకు అధికారులు రావడం జరిగిందని, సహకార సంఘాలు, ఎఫ్‌పివోలలో ఉన్నటువంటి కార్యవర్గాన్ని బెదరించి సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ వర్గాన్ని కార్యవర్గంగా పెట్టుకొని కొనుగోలు సెంటర్ సాంక్షన్ చేసుకొని రైతులను తరుగు పేరా దోపిడి చేస్తున్నారని, వ్యాపారం చేసే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్ మండల పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, యూత్ నాయకుడికి కొనుగోలు సెంటర్ గ్రామ పార్టీ అధ్యక్షులకు కొనుగోలు సెంటర్ మంజూరు చేసి రైతుల కడుపుకొట్టి కార్యకర్తలకు జేబు నింపుతున్న స్థానిక ఎమ్మెల్యే అర్హత గల సహకార సంఘాలకు మ్యాక్స్‌కి ఎఫ్‌పివో సాంక్షన్ చేయకుండా అధికారపార్టీ నాయకులకు కట్టబెట్టి దోచుకొని గ్రామాలపై వదిలేయడం ఎమ్మెల్యేకు రైతుల గోస తగులు తుందన్నారు. రైతుల పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోళ్లను వేగవంతం చేసేటువంటి స్థానిక అధికారులు రైతులకు సహకరించాలన్నారు. కొనుగోలు సెంటర్లపై స్పందించి అర్హత లేని సంఘాలను వెంటనే రద్దు చేస్తూ అర్హత గల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని కోరారు.

## నీటి గుంటలో పడి రిటైర్డ్ టీచర్ మృతి

కట్టంగూర్, మే 11, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి రిటైర్డ్ టీచర్ మృతి చెందిన సంఘటన మండలంలోని నారగూడెంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ పోలీసులు అందించిన సమాచారం ప్రకారం నారగూడెం గ్రామానికి చెందిన గంట్ల కరుణాకర్ రెడ్డి(61) రిటైర్డ్ టీచర్ అను అతడు నిన్న అనగా శనివారం రాత్రి తన వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన నీటి గుంటలో ప్రమాదవశాత్తు పడి చనిపోయాడు. ఈ మేరకు అతని కూతురు గంట్ల తేజస్విని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు కట్టంగూర్ ఏఎస్ఐ అప్జల్ అలీ తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

కట్టంగూర్, మే 11, ప్రభాతవార్త

మండలంలోని కలిమెర గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు కట్టంగూర్ ఏఎస్ఐ అప్జల్ అలీ తెలిపారు. ఇందుకు సంబంధించి ఎఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం నమ్మదగిన సమాచారం మేరకు కలిమెర గ్రామ శివారులో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న రాజశేఖర్ రెడ్డి, నరేందర్, శ్రీను, బాలక్రిష్ణ అను నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్టు తెలిపారు. వారి వద్ద నుండి నగదు రూ. 2,520లు, నాలుగు సెల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ అప్జల్ అలీ తెలిపారు.

## మద్యానికి బానిసై కూలీ మృతి

చింతపల్లి,11మే,ప్రభాతవార్త:



మద్యానికి బానిసై ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా మాద్గుల్ మండలం గాంధీ చౌక్‌వీధికి చెందిన దాసరాపల్లి లాజర్(51) చింతపల్లి మండల కేంద్రంలో తాపి మేస్త్రి వెంట కూలి పనులు నిర్వహిస్తున్నాడు.ప్రతిరోజు మాదిరిగానే శనివారం కూలీ పనులకు వచ్చి ఇంటికి వెళ్లి మద్యం సేవించి నిద్రించాడు.గత కొద్ది రోజులనుండి కూలీ పనులకు వెళ్లి వచ్చి కూటుగా తాగేవాడని స్థానికులు తెలిపారు.ఆదివారం తెల్లవారుజామున మేస్త్రీ పనులకు తోటీ మేస్రీ వెళ్లి చూడగా,లాజర్ మృతి చెంది ఉన్నాడు.వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుని బంధువలుకు సమాచారం అందించి,పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## టిడిపి సభ్యత్వాలతో కార్యకర్తలకు భరోసా



చింతపల్లి,11మే,ప్రభాతవార్త:

దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని సభ్యత్వ భరోసా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు ఉందని దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆ పార్టీ క్రీయాశీలక డిజిటల్ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిదంగా నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సభ్యత్వాల నమోదు చేపట్టడం జరిగిందని,ప్రజలు చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసం ఉంచి టిడిపి సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు.సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సభ్యత్వ నమోదు తీసకున్న ప్రతి ఒక్కరికీ 5లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అలాగే మండలం లోని అన్ని గ్రామాల్లో గ్రామశాఖలు వేయడం జరిగిందని,రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తుందని,తెలంగాణలో పూర్వవైభవం రావడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు డాక్టర్ విజయ్‌కుమార్, దోటి సంతోష్,మాజీ సర్పంచ్ సిద్ధగొని నరసింహ,ఎదుల సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఎన్ టి ఆర్ నగర్ లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



నేరేడుచర్ల మే 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ లో ఆదివారం పట్టపగలు తాళం వేసి ఉన్న గృహం లో గుర్తుతెలియని దొంగలు చొరబడి సుమారు 60 వేల విలువగల నగదు వెండి బంగారు వస్తువులు అపహరించుకొని పోయినట్లు నేరేడుచర్ల ఏ ఎస్ ఐరాములు నాయక్ తెలిపారు. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ లోనివాసముంటున్న మహమ్మద్ ఇస్మాయిల్ స్థానిక పశు వైద్యశాలలో అటెండర్ గా పనిచేస్తున్నారు. భార్య కౌసర్ అంజుమ్ మిర్యాలగూడ లోని పుట్టింటికి నాలుగు రోజుల క్రితం వెళ్ళింది. గృహ యజమాని ఇస్మాయిల్ ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం గృహానికి తాళం వేసి 9 గంటల సమయంలో భార్య దగ్గరికి మిర్యాలగూడ వెళ్లారు. తిరిగి సాయంత్రం 3.50 నిమిషాలకు గృహానికి రాగా గృహానికి వేసి ఉన్న తాళం పగలగొట్టి తెరిచి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. గృహం ప్రధాన ద్వారానికి వేసి ఉన్న తాళం, ఇంటిలోని ఐరన్ బీరువా తెరిచి వాటిలో ఉన్న రూ 15 వేల నగదు , 10 తులాల వెండి, 4 గ్రాముల బంగారు వస్తువులు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. గృహ యజమాని ఇస్మాయిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

మునగాల మే 11 ప్రభాతవార్త



వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధవహించాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు చదువుల భారం తగ్గిపోయి. సెలవు రోజుల్లో హాయిగా గడపడానికి పలు ప్రాంతాలకుపరిగెడతారన్నారు. వీధుల్లో ఆటలు ఆడుకోవడానికి చెరువుల్లో, బావుల్లో, కాలువలో, ఈతకని, ద్విచక్ర వాహనాల పై వెళ్తుంటారని అన్నారు. ఈ కరసత్తులు చేసే పిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వహించాలని కోరారు .అసలే ఎండాకాలం కావడంతో పిల్లలు దానిని లెక్కచేయకుండా ఆటలాడు తుంటారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే పిల్లలు చెరువుల్లో.బావుల్లో. ఈతలు అంటూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగిల్చిన సంఘటనలు లేకపోలేదు.తల్లిదండ్రులు పిల్లలను చెరువులు, బావుల వద్దకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలన్నారు. అవసరమైతే తమ పిల్లలకు దగ్గరుండి రక్షణ చర్యలు తీసుకుంటూ ఈత నేర్పించాలని ఈత వచ్చిందని వదిలేస్తే ఈతరాని వారితోనే ప్రమాదం ఉంటుందని గ్రహించాలని తెలిపారు. సరదాగా వెళ్లి విషాదం జరగకుండా చూసుకోవాలన్నారు. ఎండలో ఆటలు ముప్పే వేసవి సెలవులు పిల్లలందరూ కలిసి ఆడుకునే ఆటల పై ఆసక్తి చూపుతారన్నారు. క్రికెట్, గిల్లి దండ, గోలీల ఆటలతో పాటు పొలాల వెంట తిరుగుతూ ఉదయం నుంచి మధ్యా హ్నం వరకు ఎండలో ఆటలు ఆడుతుంటరని. ఎండలు తీవ్రంగా ఉండ డంతో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. ఇంటి ఆవరణలో చెట్ల నీడ న చిన్నారులు ఆడుకునేలా చర్యలు తీసుకోవాలనిఇంట్లోనే ఉండి ఆడుకునే ఆటలు ఆడుకునే విధంగా చూడాలన్నారు. చెస్, క్యారం బోర్డ్, వైకుంఠపాళీ వంటి ఆటల పై అవగాహన కల్పించాలన్నారు.ఇంటి పట్టునే ఉండేలా చేయడంతో ఈ ఆటలతో పిల్లల మేధస్సు పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వ వద్దని సూచించారు.

# టీఎస్ ఎఫ్ సెట్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు

*కోదాడ, మే 11, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కోర్సుల మరియు ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో నిర్వహించిన టి ఎస్ ఎఫ్ సెట్ ఎంట్రన్స్ ఫలితాలను ఆదివారం విడుదల చేసింది. పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారనీ కళాశాల చైర్మన్ వసంత వెంకటరెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302,పోసాని వంశీ1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871,కుసుమ వీక్షి త 4921, జనగం ఓజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ



6635, షేక్ అంజుమ్7731,బి.శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు, మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు. జాతీయ, మరియు రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని, భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.




## దెబ్బతిన్న కాల్వ లైనింగ్

*నడిగూడెం, మే 11, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రామాపురం గ్రామ సమీపము నుండి కాగిత రామచంద్రపురం సిక్కులోని బ్రిడ్జి వరకు సాగర్ ఎడమ కాలువ లైనింగ్ దెబ్బతింది. గతంలో కాల్వలైనింగ్ నిర్మాణం చేపట్టినప్పటికీ నాణ్యతా లోపం కారణంగా అనతి కాలంలోనే తిరిగి యధాస్థితికి చేరింది. దీంతో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసినప్పుడు కాల్వకట్ట కోతకు గురయ్యే ప్రమాదము ఉంది. అంతేకాకుండా బుంగలు పడే అవకాశాలు కూడా ఉన్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు ఎడమ కాలువ కింద ప్రతి సంవత్సరము రెండు పంటలు సాగు చేస్తారు. కాల్వ లైనింగ్ దెబ్బతినడంతో బుంగలు, కాల్వకట్ట కోతకు గురైనప్పుడల్లా నీటి సరఫరా నిలిపివేస్తే రైతులకు ఇబ్బందులు కలగనున్నాయి. వానాకాలంలో రామచంద్రపురం వద్ద కాలువ కట్టతెగి సుమారు రెండు నెలల పాటు రైతుల నష్టపోయారు. మరమ్మతులు జరిపి నీటి విడుదల చేసేసరికి వరి పైర్లు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. అధికారులు యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు జరిపించి రైతుల ఇబ్బందులు తీర్చారు. ప్రతి సంవత్సరం వేసవిలో కాల్వ లైనింగ్ పనులు చేపడతారు. ఈ సంవత్సరం మండల పరిధిలో ఎక్కడ కాల్వ లైనింగ్ పనులు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. చాలాచోట్ల ఎడమ కాలువ లైనింగ్ దెబ్బతిని వానాకాలంలో సాగర్ నీరు విడుదల చేస్తే దెబ్బతిన లైనింగ్ కారణంగా ఇబ్బందులు ఏర్పడతాయేమోనని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వ కట్టని పటిష్టపరిచి లైన్ నిర్మాణం చేపట్టాలని నడిగూడెం పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఎం నరసింహారావు కోరారు.

## సెవెన్ వండర్స్ మిత్రమండలి అన్నదానం

*కోదాడ, మే 11, ప్రభాతవార్త:*



సెవెన్ వండర్స్ మిత్ర మండలి సభ్యుల సహకారం తో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో పేదలకు అన్నదానాన్ని నిర్వహించారు. తమ మిత్రుడు కోటేశ్వర స్వామి జ్ఞాపకార్థం 200 మంది పేదల కడుపు నింపేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి సత్యనారాయణ యాద సుధాకర్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, సాయి కొత్తూరి శ్రీనివాసరావు, రామ్మూర్తి, వంగవీటి రామారావు, పైడిమర్రి సుధాకర్, నారాయణ, శంకర్రావు, సెవెన్ వండర్స్ మిత్ర మండలి సభ్యులు ఆగిర్ మధు, చల్లా అశోక్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాసరావు, అప్పన సతీష్, జగనీ ప్రసాద్, బెలీదే అశోక్ మహిళలు సునీత, రేఖ రాణి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*నడిగూడెం, మే 11, ప్రభాతవార్త:*

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 200405 విద్యా సంవత్సరం లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 130 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చాలాకాలం తర్వాత అంతా ఒకచోట కలుసుకొని ఆనందోత్సాహాలతో సమ్మేళనంలో పాల్గొని గత జ్ఞాపకాలను గుర్తు చేశారు. విద్యా బోధన చేసిన గురువులు రాంరెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకట్ రెడ్డి, మిరాజ్ ఉద్దీన్, పద్మ లను ఘనంగా సన్మానించారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందని గురువులు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, దినేష్, నాగార్జున, శివ ప్రసాద్, రామకృష్ణ, పార్వతి, యాకూబ్, జ్యోతి, పా ష, స్వప్న పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ప్రదర్శన

*మునగాల మే 11 ప్రభాతవార్త*

మ్తండల పరిధిలోనిబరాకత్ గూడెం లోని శ్రీనివాస్ నగర్ తండాలో ఆదివారం గిరిజన ముద్దు బిడ్డలందరూ ఇండియా యుద్ధంలో అమరులైన జవాన్ నివాళులు అర్పిస్తూ , కొవ్వొత్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన వ్యక్తి అగ్ని వీర్ మహారాజ్ మురళి నాయక్ జోహార్లు నివాళులర్పిస్తూ వారి యొక్క ఆత్మ శాంతి చేకూర్చాలని గిరిజన ముద్దుబిడ్డలందరూ సంతాపం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో బాణోతు సురేష్ బాబు ,పవన్ నాయక్ మాలు నాయక్, గోపి నాయక్ చరణ్ నాయక్

## కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు

*మ్మునగాల మే 11 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా తీర్మానాలు చేసుకొని ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కేటాయిస్తూ, అర్హులకు అన్యాయం చేస్తున్నారని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలు గత రెండు సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తుండగా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీకి చెందిన కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయించుకుంటూ గతంలో భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి పలు ప్రమాదాల్లో ఇల్లు కాలిపోయిన వారికి గుడిసెల్లో నివాసం ఉంటుగూడు లేక నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న వారికి సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా అధికారం ఉన్నదని అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు, ఇంత జరుగుతున్న అధికారుల సైతం నోరు మెదపకుండా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ అర్హులను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు చెందిన అర్హులైన వారినిఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## అనాధాశ్రమంలో అన్నదానం

*మునగాల మే 11 ప్రభాతవార్త*



అనాధాశ్రమం లో అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ మునగాలకు చెందిన గంధం .రాము నాగమణి దంపతుల పెళ్లిరోజు , కుమారుడు సుతిక్ష పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ శుభ కార్య వేడుకలను అనాథల మధ్య జరుపుకోవడంతో వారికి ఒక పూట అన్నం పెట్టి పుణ్యం చేసిన వారు అవుతారన్నారు. ఆశ్రమానికి తమ వంతు సహకారాన్ని ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంధం. సైదులు శ్రీదేవి మేఘన అభి తదితరులు పాల్గొన్నారు.

## కలకోవ గ్రామస్తునికి రాష్ట్రస్థాయి 27వ ర్యాంక్

*మునగాల మే 11 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన బుర్రి. శ్రీనివాసరావు విజయలక్ష్మి ల కుమారుడు బుర్రి .రిషిక్ కుమార్ తెలంగాణ ఎంసెట్ ఎంట్రన్స్ లో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో 27వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభ్యాసం మునగాల ట్రినిటీ స్కూల్, కోదాడ తేజ టాలెంట్ స్కూలలో ఇంటర్మీడియట్ హైదరాబాదులో విద్యాభ్యాసం కొనసాగించినట్లు తెలిపారు.మంచి ఫలితాన్ని సాధించిన విద్యార్థి రిషిక్ కుమార్ నితల్లిదండ్రులు,బంధువులు, మిత్రులు అభినందించినారు. మారుమూల గ్రామంలో విద్యార్థి రాష్ట్ర 27 ర్యాంకు రావడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మదర్స్ డే

*నడిగూడెం, మే 11, ప్రభాతవార్త:*

మండలంలో ఆదివారం మదర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రతి తల్లి తమ పిల్లల ఎదుగుదలకు ఎంతగా శ్రమిస్తుంది. ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటుంది. మొదటగా అధికారికంగా మదర్స్ డే 1914 మే 10న జరిగింది. ప్రతి సంవత్సరం రెండవ ఆదివారం మదర్స్ డే జరుపుకుంటారు. అమెరికాకు చెందిన కాపీ రైటర్ అన్న జార్విస్ కు మదర్ ఆఫ్ మదర్స్ డే అని పేరు. యుద్ధ సమయంలో తన తల్లి సాగించిన శాంతి ప్రయత్నాలకు గుర్తుగా మదర్స్ డే ను ప్రారంభించింది అన్నా జార్విస్. నేటి సమాజంలో తల్లికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారు. తల్లి ప్రేమ రాగము ఆప్యాయతలను వెలకట్టలేము. తల్లి ఉపవాసం ఉండి కూడా పిల్లల క్షేమాన్ని ఆరోగ్యాన్ని కోరుకుంటుంది. మండలంలోని వివిధ గ్రామాలలో మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

*నడిగూడెం, మే 11, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పక్షాల నాయకులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం పూర్తయి 14 మాసాలు పూర్తికావస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని ప్రజలు అంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు తిష్ట వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేపిస్తున్నారు. బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే కొత్త పాలకవర్గాలు కొలువు తీరితే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని రాజకీయ పక్షాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా మండల పరిషత్, జిల్లా పరిషత్ లు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నందున ఎన్నికల నిర్వహిస్తే మండల స్థాయిలో జిల్లా స్థాయిలో అభివృద్ధి పరుగులు పెట్టించవచ్చని అంటున్నారు. ఆదాయం లేక పలు గ్రామాలలో వీధిలైట్లు వేయడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మల్టీ పర్పస్ వర్కర్స్ కు వేతనాలు నెలవారీగా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నందున వెంటనే ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు.

# హక్కుల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి


వలిగొండ మే 11 ప్రభాతవార్త :

స్థానిక ప్రధాన కూడలిలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంత్యోదయ రేషన్ కార్డ్స్ ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోట లో వికలాంగులకు ఇండ్లు కూడా మంజూరు చేయాలని, అదేవిధంగా 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని, స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించి రోజుకు 600 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం



ఆదుకోవాలని, ఈనెల 16, 17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలని మండల వికలాంగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల గౌరవ అధ్యక్షులు ఏర్ర బజార్, మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి, మండల నాయకులు ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల సలామిటి, ఎదురుగట్ల ఆనంద్ రావు, ఎదురుగట్ల అంజమ్మ, కొమరమ్మ,కాసుల వెంకటేశం, తదితరు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## అంగరంగ వైభవంగా మత్స్యగిరి నరసింహుని జయంతి


వలిగొండ మే 11 ప్రభాతవార్త :



మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరి నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 కలశాలతో అభిషేకం చేసి స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం దేవాలయ పురవీధుల గుండా స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. కళ్యాణ అనంతరం దేవస్థాన ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమ్మిరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు, మాజీ చైర్మన్ కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, దేవస్థాన ధర్మకర్తలు మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం, బోడ సుదర్శన్, తోట నాగయ్య, గ్రామ పెద్దలు, భక్తులు,అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ స్కూల్ విద్యార్థులకు సన్మానం

ఆత్మకూరు(ఎం) మే 11 ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సరస్వతీ విద్యాలయం పూర్వ విద్యార్థులు బాణాల రాజు కూతురు బాణాల చైత్ర (524), కోరే కుమార్ కూతురుఅక్షిత(510), జెన్నాయికోడే యుగేందర్ కూతురు జెన్నాయికోడే అఖిల(503), మజ్జిగ రాంబాబు కూతురుమజ్జిగ దీక్షిత(483) మార్కులు సాధించినందుకు పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య ఆదివారం శాలువాలతో సన్మానించారు. రాబోయే కాలంలో గ్రామానికి, తల్లిదండ్రులకు,గురువులకు మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆత్మకూరు(ఎం) మే 11 ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 2010 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక పిఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## హోలీ టి లిటిల్ లూథరన్ చర్చిలో మదర్స్ డే వేడుకలు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 11



నందికొండ మున్సిపాలిటీలో హిలికాన్ ని హెచ్.టి.ఎల్.సి చర్చి నందు మదర్స్ డే సందర్భంగా స్థానిక సంఘ కాపరి పి రమేష్ బాబు సంఘ అడ్మిన్ స్టేటరు దీవంగి కోటేశ్వరావు ట్రెజరీ జీవన్ బాబు ఏ జాకోబురావు సంఘ పెద్దలు సంఘ మహిళలను తల్లులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ కోటేశ్వరావు నినను తనివీరు రాజేశ్వరరావు సంఘ యువకులు సంఘ యువతులుపాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు(ఎం) మే 11 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గట్టు శంకర్ తండ్రి గట్టు బిక్షపతి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుని విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, కోరే బిక్షపతి, నాతి రాజు, మజ్జిగ రాంబాబు, కోరె బీరప్ప, పాశం అశోక్, గట్టు ఇస్తారి, లోడి ప్రదీప్, నాతి సన్నీ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన మోత్కూర్ శంకరయ్య, మంటిపల్లి సాయిలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు రూ.5000 రూపాయల చొప్పున ఒక్కొక్కరికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, అంబోజు నాగయ్య, కంబాలపెల్లి సురేందర్, యాదవ సంఘం అధ్యక్షులు మంటిపెల్లి వెంకటేష్, గుణవేణి స్వామి, గోరిపెల్లి మల్లారెడ్డి, నిమ్మారెడ్డి, అశోక్ రెడ్డి, మేడి రవి, పెసరకాయల నర్సిరెడ్డి, జన్నపాల శేఖర్, కొమ్ము ముత్తయ్య, మచ్చగిరి రాజు, సతీష్, దండు శశి తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ బృందం పుణ్యక్షేత్రాలు దర్శనం

మోత్కూర్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

వాకర్స్ బృందం గత 20 సంవత్సరాలుగా ప్రతిరోజు మానసిక శరీర ఆరోగ్యం కోసం వాకింగ్ చేస్తున్న బృందం ఆదివారం మోత్కూరు నుండి బయలుదేరి శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించుకున్నారు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని మరియు పాతాళ గంగలు స్నానం చేసి స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారుమోత్కూర్ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు వారు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తూ స్ఫూర్తినిస్తున్న వాకర్స్ బంధాన్ని పలువురు అభినందించారు



## వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట, మే11 ప్రభాతవార్త



వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట మండల విద్యాధికారి గవ్వ జ్యోతి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మే నెల 15 వ తేది నుండి 15 రోజుల పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఈ శిబిరంలో ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు అలాగే స్పోకెన్ ఇంగ్లీషు, చిత్రలేఖనం తదితర విభాగాల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రపాలనగరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంకి లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల పరిసర ప్రాంత విద్యార్థులు ప్రధానోపాధ్యాయులను సంప్రదించి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతుని కుటుంబానికి బాల్య స్నేహితుల చేయూత

మోత్కూర్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మోత్కూర్ మండలం దాచారం గ్రామానికి చెందిన అంతటి ఎలేందర్ ఇటీవల మరణించడంతో తన చిన్ననాటి స్నేహితులు 2002 2003 వ సంవత్సరం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ తోటి స్నేహితుడు అంతటి ఏలేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని సహృదయంతో 32 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మే 11, ప్రభాతవార్త

మండలంలోని సాయిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బానోతు వసంత–బిచ్యానాయక్ దంపతుల కుమారుడు రవికుమార్–మౌనికల రిసెప్షన్ వేడుకల్లో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు. టిపిసిసి సభ్యులు పెండం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్, నెక్కొండ రామాలయం గుడి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ మురళి నాయక్ కు అశ్రునివాళి

మల్హార్ రావు, మే 11, ప్రభాతవార్త



మండలంలోని అన్నస్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బానోతు రాజ్ కుమార్ ( ఢిల్లీ రాజు) ఆధ్వర్యంలో దేశం కోసం,ధర్మం కోసం,దేశ రక్షణ కోసం,భారతదేశ పౌరుల స్వేచ్ఛ కోసం,నమ్ముకున్న సిద్ధాంతం కోసం,దేశ ప్రజల రక్షణే తన లక్ష్యంగా బోర్డర్ పై సేవలు అందిస్తూ శుక్రవారంతెల్లవారుజామున భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర భరతమాత సైనికుడు మురళి నాయక్ కు ఆశ్రునివాళులు అర్పిస్తూ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీనిర్వహించారు. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

నల్లబెల్లి, మే 11, ప్రభాతవార్త



దేశంలో ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే రైతు వ్యతిరేక విధానాలపై రైతన్నలు ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘం మండల నాయకులు బొడిగె సమ్మయ్య అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు దేశవ్యాప్తంగా మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను రైతు సోదరులందరు పాల్గొని జయప్రదం చేయాలని రైతుబంధు పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ పోరాటం చేస్తున్నటువంటి రైతులను అణిచిపెట్టి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేటువంటి విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం విధానాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కడియాల వీరాచారి, గంగారపు లింగయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, మేరకుర్తి సారయ్య, గిరవైన సాంబయ్య, బొడిగ నారాయణస్వామి, కత్తి సమ్మయ్య, బొడిగ కోటి, బొడిగ సిద్దు, గుండేటి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఖానాపురం, మే 11, ప్రభాతవార్త



మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలగంపల రాజశేఖర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆ కుటుంబానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఒక క్వింటా బియ్యం అందించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపట్ల వారు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, ఎడ్ల వీరస్వామి, ముడుసు స్వామి, మర్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, మర్రి రాజాలు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులు ఐక్యతను చాటుకోవాలి

### -అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త



ముదిరాజ్ కులస్తులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకొని హక్కుల సాధనకు ఉద్యమించాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో మెప జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభలో ముదిరాజ్‌లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. అలాంటి వారు కుల వృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నేటికి ఎంతో మంది పేదరికంలోనే ఉన్నారన్నారు. అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు సహకరించాలన్నారు. సమస్యల సాధనకు తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం జరిగిన శుభకార్యంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, తాడెం రామచంద్రు, సాదనబోయిన అశోక్, నూనె రంజిత్, అల్లాడి రాజు, కాట శ్రీనివాస్, కాటబోయిన సందీప్, దేనబోయిన అనిల్, పిట్టల జయప్రకాష్, దేవేందర్, ప్రభాకర్, రాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాది

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త



పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాధిలాగా పనిచేస్తారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీడిగడ్డతండా గ్రామానికి చెందిన భూక్య వినోద్, భూక్య మురళి, భూక్య రాకేష్ భూక్య నవీన్, భూక్య గణేష్‌తో పాటు మరికొంత మంది భూక్య హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. వారందరికి రాణా ప్రతాప్‌రెడ్డి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు దేశ సమైఖ్యతకు పాటుపడుతుందన్నారు. ఇందుకు యువకులు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల హైస్కూల్‌లో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త



పట్టణంలోని గురిజాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు తనకు చదువు చెప్పి విద్యా బుద్ధులు నేర్పి తమ అభివృద్ధికి దోహదపడిన గురువులను పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గురువులతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు అందరు ఇరవై రెండు సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, బ్రహ్మయ్య, సుదర్శన్, ఆనందం, బాబురావు, విజయరాణి, రూపమణి, పూర్వ విద్యార్థులు లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, సొసైటి డైరెక్టర్ ఎడ్ల రవీందర్, నాగరాజు, ముత్యాల శ్రీనివాస్, అన్న రాజశేఖర్, పల్లాటి రమేష్, రాజులపాటి అంజన్, గోవిందు కోటి, ఆరె ప్రభాకర్ మర్ధ శ్రావణ్, అజ్మీర శ్రీనివాస్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల సంస్కర్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయి

పర్వతగిరి, మే 11, ప్రభాతవార్త



బాలసంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సౌమిత్ర లక్ష్మణచార్యులు అన్నారు. ఆదివారం పర్వతగిరి మండలంలోని కల్లెడనందు కొలను వెంకటేశ్వరస్వామి సన్నిధిలో 15 రోజుల నుండి నిర్వహిస్తున్న బాల సంస్కార్ ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడానికి బాల సంస్కార్ కార్యక్రమాన్ని పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి, సహృదయ సేవాసమితి, కల్లెడ కొలను వెంకటేశ్వరస్వామి సేవక బృందం ఆలయ నిర్వాహక బృందం ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు త్రికరణ శుద్ధిని పెంపొందించుకొని అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు. దేశ భక్తి ఏకాగ్రతను పెంపొందించుకునే విధంగా తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, శ్రీరామకృష్ణ సేవా సమితి బాధ్యులు చింతపట్ల సురేంద్రరావు, చిదురాల వేణుగోపాల్, జూపూడి రఘు, సేవా సమితి సభ్యులు ప్రతాప్, అనిల్, వినిత్, వెంకటేశ్వరస్వామి నిర్వాహక బృందం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం వేదికగా మంత్రిపై లంబడోళ్ళ లడాయి: మోతిలాల్ నాయక్

లక్ష్మీదేవిపల్లి, మే 11 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ హాజరై మాట్లాడారు. ఏవేవో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలల కాలం గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రెడ్డి రాజ్యంలో లంబాడీలకు సముచిత స్థానం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం వేదికగా రెడ్డి రాజ్యంపై లంబడోళ్ళ లడాయి షురూ చేస్తామని చెప్పారు. త్వరలో కొత్తగూడెంలో వేలాది మందితో బహిరంగ సభ, ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ చట్టాలపై సామాన్య గిరిజనుడు ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్ళకు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను తిప్పి కొడతామని అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్లో ఓ గిరిజనుడి ఇంటి ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ అక్కడ కొంతమంది దాడులకు దిగుతున్నారని చెప్పారు. అంబేద్కర్ మహానుభావుడి విగ్రహ ఏర్పాటుకు కులాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని తెలిపారు. అలాగే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పేరుతో గిరిజన తండాల పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం లేకుండా చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే పోడు భూములపై మొదటి సంతకం చేస్తామని చెప్పిన హామీ ఏమైందని దేవా చేశారు. జిల్లాలోని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అగ్గిపుట్టిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నందిని భాయ్, రాష్ట్ర నాయకులు లావుడియా సత్యనారాయణ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, రాష్ట్ర విద్యార్థి భాగం బోడ శ్రీనివాస నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు దేవిలాల్ నాయక్, నాయకులు సీతారాం నాయక్ శంకర్ నాయక్, పురి సింగ్ నాయక్ కృష్ణమూర్తి నాయక్, రేవంత్ నాయక్, సాగర్, శిరీష భాయ్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బాడీ మెమరీ ఎప్పటికీ మర్చిపోలేం..

ప్రభాతవార్త నకిరేకల్ మే 11

బ్రెయిన్ మెమరీ మరిచిపోవడం జరుగుతుంది కానీ, బాడీ మెమరీ ఎప్పటికీ మర్చిపోలేం అందుకే పిల్లలకు శారీరక అవయవాల కదలికల ద్వారా భాషను నేర్చుకోవడం" మంచిదని అందుకు గాను అభినయ గేయాలు ఆటపాటలతో ఇంగ్లీష్ నేర్పడం వల్ల సులభంగా, అర్థమవడంతోపాటు నేర్చుకున్న అంశాలు దీర్ఘకాలం గుర్తుండి పోతాయని ప్రముఖ ఇంగ్లీష్ ఫ్లూయెన్సీ కోచ్ బి కె రెడ్డి అన్నారు, ఈరోజు చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారితో కలిసి సందర్శించి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మెలకువలు నేర్పించారు ఈ శిబిరంలో విద్యార్థులకు రైమ్స్ (అభినయ గేయాలు) నేర్పుతున్న తీరును అభినందించారు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ, చందంపల్లి పాఠశాలలో విద్యార్థులు ఇంగ్లీష్ శిక్షణ తీరు అభినందనీయమని అన్నారు, ఉపాధ్యాయులందరూ సెలవులతో సంబంధం లేకుండా విద్యార్థులకు బోధన చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని ఎంతోమంది మేధావులు, అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనని అన్నారు, చందంపల్లి పాఠశాలలో గత వేసవి సెలవులు మొదలైనప్పటి నుంచి జరుగుతున్న తరగతులను సోషల్ మీడియా ద్వారా గమనించి, ప్రత్యక్షంగా




చూడాలని వచ్చానన్నారు, ఈరోజు శిబిరంలో ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నూకల రఘునందన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ మునుగోటి ఎస్తేర ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్ధన్, వీర్లపాటి గోపయ్య, వేదాంతం ఆదిత్య, చందంపల్లి ప్రధానోపాధ్యాయులు టీచర్ల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మదర్ తెరిస్సాడే రోజు తల్లికి సహాయం



ప్రభాత వార్త నకిరేకల్ మే 11

నల్లగొండ పట్టణ ఇంలో 20వ వార్డుకు చెందిన నీలకంఠం యాదగిరి 32 సంవత్సరాలు గత కొంతకాలం కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు, డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకరేకల్ కు చెందిన లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బ్రహ్మదేవర నరేష్ స్వచ్ఛంద సంస్థ నుండి సహాయం అందించారు, ఆదివారము మినీ స్టేడియంలో ఆ కుటుంబానికి 20వేల రెండు వందల రూపాయలు అందించి మానవత్వం చాటుకున్నారు, ఆర్థిక సహాయం చేసిన వారందరికీ లక్ష్మమ్మ లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బ్రహ్మదేవర నరేష్ బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు ,

## సమ్మర్ క్యాంప్ నిర్వహణకు ఆర్థిక సహాయం.

ప్రభాతవార్త నకిరేకల్ మే 11



చందంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నూకల రఘునందన్ రెడ్డి గారు ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరానికి హాజరవుతున్న చిన్నారులకు స్నాక్స్ మరియు స్టేషనరీ అవసరాలకు గాను రూ. 3000 రూపాయలు ఆర్థిక సహాయం, అందించారు, గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో విద్యార్థులకు పాఠ్య మరియు సహ పాఠ్య అంశాలు శిక్షణ ఇవ్వడం సంతోషకరం అని రఘునందన్ రెడ్డి అన్నారు, ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్పర్సన్ మునుగోటి ఎస్తేర, ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్ధన్ ,వీర్లపాటి గోపయ్య, వేదాంతం ఆదిత్య, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయాలి

చిట్యాల, మే 11, ప్రభాతవార్త

సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే కమ్యూనిస్టుల ఎజెండా అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడిగె సైదులు అన్నారు. ఈనెల 16న మండల పరిధిలోని గుండ్రాపల్లి గ్రామంలో జరిగే సిపిఐ మండల 7వ మహాసభ కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, దేశగొనిని బాలరాజు, గుండాల సత్తయ్య, బొల్లుగిరి లింగయ్య, రావుల చిన వెంకన్న, పానుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## 20 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

.ప్రభాతవార్త కేతేపల్లి మే 11

20 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు కోరారు. ఆదివారం బండ పాలెం గ్రామంలో వెంకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు,ే కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు, సామాజిక సంఘాలు అన్నీ కలిసి మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు, ,కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే దాకా పోరాటాలు, కొనసాగించాలన్నారు, ఈ కార్యక్రమంలో చింతపల్లి లూర్దు మారయ్య కట్ట ప్రభాత్ చౌగోని నాగయ్య, వంగూరి వెంకన్న ,ఆదిమల్ల నాగయ్య కన్నెబోయిన వీరేష్ వంగూరుశేఖర్ ,నగర కంటి నాగయ్య ం పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

చిట్యాల, మే11, ప్రభాతవార్త

ప్రజాస్వామ్య దేశంలో బానిసలుగా మార్చే, లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాలలో ఆదివారం రైస్ మిల్లు, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులతో కలిసి సార్వత్రిక సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఎందరో కార్మిక నాయకులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల విధానం తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అజీజ్ , కొండ్రెడ్డి నరసింహా, అవిశెట్టి క్రిష్ణ,గునగంటి కృష్ణయ్య, పుల్లెంల యాదయ్య, పండుగ క్రిష్ణ,జడల ఊశయ్య, శివ, రవీందర్ రెడ్డి, అంజయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడిగా సాగర్ల నరేష్

చిట్యాల రూరల్, మే 11, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సాగర్ల నరేష్ యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక (వైఐఎఫ్) చిట్యాల మండల అధ్యక్షుడుగా నియమితులయ్యారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన యాదవులకు రాజకీయ అవగాహన తరగతుల కార్యక్రమంలో ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ లు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యాదవులను రాజకీయంగా చైతన్యపరుస్తూ వారి అభివృద్ధి, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపైన నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిండి యువత చేయూత

డిండి, మే 11, ప్రభాతవార్త



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 22 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విదితమే. ఎడ్ల తిరుపతయ్య మరణించటం తో రూ. 10వేలను వారి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించారు.

## ఎంసెట్ ఫలితాల్లో బుడిగె జాహ్నవి ప్రతిభ

కట్టంగూర్, మే 11, ప్రభాతవార్త



కట్టంగూర్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బుడిగె సైదులు గౌడ్ అనూష దంపతుల కుమార్తె బుడిగె జాహ్నవి ఆదివారం విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 2599వ ర్యాంకును సాధించింది. కాగా జాహ్నవి ఇంటర్మీడియట్ లో బైపీసీ విభాగంలో 990 మార్కులు సాధించి చక్కటి ప్రతిభను కనబరిచిన విషయం ఇది. కాగా జాహ్నవి పదవ తరగతి ని నల్గొండ పట్టణంలోని ఎస్సార్ పాఠశాలలో చదివి 10/10 జిపిఎస్ సాధించింది. ఇంటర్మీడియట్ ను హైదరాబాద్ పట్టణంలోని ఎల్బీనగర్ లోనిశ్రీ చైతన్య కళాశాలలో బైపీసీ విభాగంలో చదివి 990 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ఎంసెట్లో తొలి ప్రయత్నంలోనే మంచిర్యాంక్ ను సాధించిన జాహ్నవిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

## బాలసైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం

కట్టంగూర్, మే 11, ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ గోగు బాల సైదులు కుటుంబానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతమల్ల శ్రీనివాస్, మేకల రమేష్, బొల్లెద్దు యాదయ్య, గోగు యాదయ్య పాల్గొన్నారు.

## అరుదైన బ్లడ్ ఏ గ్రూప్ నెగిటివ్ రక్తం అందించిన మహేష్

ప్రభాతవార్త కేతేపల్లి మే 11



సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన కుంచం ప్రవళిక జూ/0 మహేష్,గత 20 రోజుల క్రితం పాపకి జన్మనివ్వగా అత్యవసరముగా అరుదైన బ్లడ్ గ్రూప్ తి నెగిటివ్ రక్తం అవసరమై కుంచం రవి అన్న నన్ను సంప్రదించగా నేను వెంటనే సూర్యపేట పట్టణానికి చెందిన మహేష్ కి సమాచారం అందించిన వెంటనే కాదనకుండా వెళ్లి సాయి బ్లడ్ బ్యాంకు లో రక్తదానం చేయడం జరిగింది కావున మహేష్ అన్న గారికి ప్రాణ దాతలు ఫౌండేషన్ తరపునా మహేష్ కి ప్రవల్లిక దంపతులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు,

## మూసే నీటిమట్టం 633.50 అడుగులు

.ప్రభాత వార్త కేతేపల్లి మే 11



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం మూసి ప్రాజెక్టు మధ్యతరహా ప్రాజెక్టులో ఒకటైన మూసి నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది, అక్కడక్కడ కురుస్తున్న వర్షాలతో శనివారం ప్రాజెక్టులోకి 450 క్యూసెక్కుల నీరు చేరింది, ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 64 5 అడుగులు కాగా ఎగువ నుంచి వస్తున్న శనివారం సాయంత్రం నాటికి నాటికి నీటిమట్టం 633.50 అడుగుల నీరు చేరింది, ప్రాజెక్టు అధికారి మధు తెలిపారు.

## పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల



ప్రభాతవార్త కేతేపల్లి మే 11

కేతేపల్లి మండలం ఉప్పలపహడ్ గ్రామానికి చెందిన ఎర్పుల నాగరాజు వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, నకిరేకల్ మండలం మాౖరూర్ గ్రామానికి చెందిన నడ్డి యాదగిరి కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హజరై చిన్నారులను ఎమ్మెల్యే వీరేశం, ఆశీర్వదించారు, నకిరేకల్ పట్టణానికి చెందిన పగిల్ల వెంకన్న కుమారై వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కాంపాటి శ్రీను, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షులు ఏసు రత్నం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, వార్డు, కౌన్సిలర్లు ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

*పెద్ద అడిశర్లపల్లి, 11 మే ప్రభాతవార్త*

:ఉచిత మెగా వైద్య శిబిరం ఈరోజు అంగడిపేట గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతుల మీదగా ఘనంగా ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ పెద్దఅడిశర్లపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో వైద్యులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు, నిదిబి మరియు 2దీ ఎక్ష్రే టెస్టులను ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేనావత్ బాలు నాయక్ గారు మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలకు సురక్షి త ఆరోగ్యం అందించాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలి. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలగడం మాకు గౌరవంగా భావిస్తున్నాం. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన,తీ.బి గిజు యాజమాన్యాన్ని యశోద హాస్పిటల్ వైద్య బృందాన్ని వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతాం" అని అన్నారు.ఉమ్మడి పి.ఏ.పల్లి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఉచిత వైద్య శిబిరం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి, తేర సత్యనారాయణరెడ్డి, సూర్య హాస్పిటల్ డాక్టర్ రెడ్డి పాల్వాయి వెంకట్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు

*హాలియా, ప్రభాతవార్త, మే 11:*

హాలియా మున్సిపాలిటీలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి పుష్కర 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం భగవారాధన, సేవా కాలం, తీర్థ ప్రసాద గోష్టి, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, నరసింహ మూలమంత్ర హోమం, సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం అనంతరం మూలమంత్ర హోమం, తీర్థ ప్రసాద గోష్టి తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సోమవారం ఉదయం భగవారాధన, సేవా కాలం, తీర్థప్రసాద్ గోష్టి, ఉదయం 10 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు, కళ్యాణ అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, సాయంత్రం పుర వీధుల్లో స్వామివారి శోభాయాత్ర, 13వ తేదీ మంగళవారం భగవారాధన, తీర్థ ప్రసాద గోష్టి, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, మహా కుంభ ప్రోక్షణ, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి హాలియా, పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# యూఎస్ అగ్రి సీడ్స్ 4823 హైబ్రిడ్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు

**విత్తనాల లాభాలను వివరించిన ఏరియా మేనేజర్ వంశీ**

*దేవరకొండ, మే 11, ప్రభాతవార్త:*



యూఎస్ అగ్రి సీడ్స్4823 పత్తి విత్తనాలు ఇతర పత్తి విత్తనాల కంటే అధిక దిగుబడులను సాధించడంతోపాటున అతి తక్కువ సమయంలోనే పంట కాపుకు వచ్చి ఎక్కువ దిగుబడిని అందిస్తుందని యూఎస్ అగ్రి సీడ్స్ ఏరియా మేనేజర్ వంశీ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఇద్దంపల్లి గ్రామంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసం పీల్చే తెగుళ్లు, వ్యాధులను తట్టుకొని వర్షాధారం కింద ఎకరానికి 15 క్వింటాల పైగా అత్యధిక దిగుబడిని అందిస్తుందని తెలిపారు. పత్తి సాగులో యూఎస్ అగ్రి సీడ్స్4823 పత్తి విత్తనాలు ఉపయోగించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధిస్తూ ఆర్థికంగా లాభాలు కూడా వస్తాయని వివరించారు. రైతులందరూ యూఎస్ అగ్రి సీడ్స్ విత్తనాలను వాడి అధిక దిగుబడులను పొందాలని ఈ సందర్భంగా రైతులను వంశీ కోరారు. సిబ్బంది కలిక్ , ఎర్ర అశోక చక్రవర్తి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రఘు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి వల్లబ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

*నిడమనూరు ప్రభాతవార్త మే11*



నిడమనూరు మండలంలో ని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో తుమ్మడం గ్రామానికి చెందిన రాష్ట్ర యూత్ కార్యదర్శి ఎడవల్లి వల్లబ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డెలికేట్ సభ్యులు ముంగి శివ మారయ్యా, మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య, మాజీ ఎంపీటీసీ మంజుల శ్రీనివాస్, నాయకులు చరక శ్రీను, నిడమనూరు చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య, నాయకులు ఆర్ కృష్ణ, యాదగిరి, మర్రి శ్రీను జానీ పాషా, పోలే రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క ములుగు జిల్లా పర్యటన కవితక్క పర్యటనను విజయవంతం చేయాలి

**ములుగు మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి**


*ములుగు, మే 12, ప్రభాత వార్త :*

టిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఈనెల 12వ తేదీన ములుగు జిల్లా పర్యటన వస్తున్న సందర్భంగా కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సందర్భంగా కవిత పర్యటన వివరాలను ఆమె మీడియాకు విడుదల చేశారు.

## నల్లగొండ వార్త

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*పెద్దవూర మే 11 ప్రభాతవార్త*



మండలంలోని పులిచెర్ల గ్రామానికి చెందిన ఇంద్రకంటి వెంకటరెడ్డి కుమార్తె మనిషా రెడ్డి సందీప్ రెడ్డి వివాహం ఆదివారం మల్లెపల్లిలోని కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఇట్టి వివాహానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి వినయ్ రెడ్డి గడ్డం సాగర్ రెడ్డి, తిరుమల పాపిరెడ్డి, మోహన్ రెడ్డి, ఇంద్రారెడ్డి మధుసూదన్ రెడ్డి, ఇరుమాది పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో తల్లి ప్రేమను మించింది ఏమీ ఉండదు

**ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలి**

*నల్గొండ. ప్రభాతవార్త .మే 11*



సృష్టిలో తల్లిని ప్రేమను మించింది ఏమీ ఉండదని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు...మదర్స్ డే సందర్భంగా ఆదివారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం దిలావుర్పూర్ గ్రామ పరిధిలోని కేతావత్ తండాలో తన తల్లి కేతావత్ హాషా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానమని అన్నారుముఖ్యంగా అమ్మ లేకపోతే జననం లేదు..గమనం లేదు...ఈ లోకంలో ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లేనని కొనియాడారు పుట్టినప్పటినుంచి నడక నేర్పే వరకు ప్రతి అడుగులో అమ్మ పాలు పంచుకుంటుందని అన్నారు.ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు సమానమైనది మరొకటి లేదని స్పష్టం చేశారుచిన్నప్పటినుంచి తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు.తన తల్లిదండ్రులు కీ++శే. కేతావత్ వీర్యా నాయక్ హాషా కష్టపడడం వల్లనే తాను ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు ఈ సందర్భంగా మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు

# నేడు విద్యుత్ కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, మే 11:*

హాలియా సబ్ స్టేషన్ పరిధిలో నేడు సోమవారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని హాలియా విద్యుత్ ఏఈ ధనరాజ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా స్టేషన్ పరిధిలోని 11 కెవి లిఫ్ట్ ఫీడర్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వల్ల అనుముల, ఈశ్వర్ నగర్, పెద్దగూడెం స్టేజిలలో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు , అదే విధంగా పులిమామిడి 11 కె.వి ఫీడర్ లైన్ కింద ఉన్న పులిమామిడి, మర్లగడ్డ గూడెం, బంటు వారి గూడెం, హజార్ గూడెం ఫీడర్ లైన్ కింద హజారి గూడెం, అలినగర్ గ్రామాలకు కూడా విద్యుత్ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

# స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి





మఠంపల్లి మే 11 ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ న్రనరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా రెండవ రోజైన ఆదివారం బ్రహ్మశ్రీ బొర్రా వాసుదేవా చార్యులు ఆచార్యత్వమున దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు తూ మాటి శ్రీనివాసాచార్యులు బ్రహ్మాచార్యులు రామాచార్యులు పద్మనాభ చార్యులు లక్ష్మీ న్రనరసింహమూర్తి బద్రి నారాయణ చార్యులు పనిభూషణ మంగాచార్యులు అర్చక పండితులచే శాస్త్రోక్తంగా స్వామివారికి లక్ష మల్లికా పుష్ప పూజ, శ్రీ స్వామి వార్ల, లక్ష్మీ న్ర అమ్మవారి సంవాద కార్యక్రమం అత్యంత వైభవోపే తంగా నిర్వహించారు ఉదయం ఆల యంలో ప్రాతః కాలార్చనలు శ్రీ ధ్రువ స్వామికి పంచామృత అభిషేకములు ద్రవిడ ప్రబంధన సేవా కాలము ధ్రువస్వామికి మల్లికా పుష్ప సహ స్ర నామార్చన పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తం గా నిర్వహించారు ఆదివారం రాత్రి 12 గంటలకు శ్రీ లక్ష్మీ న్రనరసింహస్వామి మరియు రాజ్యలక్ష్మి న్ర అమ్మవార్ల ఉత్సవమూర్తుల ఎదుర్కోళ్ల మహోత్స వం వేద మంత్రములతో సమస్త మంగళ వాయిద్యములతో కళ్యాణ మండపం వరకు ఊరేగింపు కార్యక్రమం అనంతరం శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరగనున్న సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కళ్యాణాన్ని తిలకించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు పాలకవర్గం వారు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కళ్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె న్నూరి మట్టపల్లి రావు విజయ్ కుమార్ తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూర్నగర్ సిఐ జి చరమందరాజు మఠంపల్లి ఎస్సై పి బాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నర్సంపేట, మే 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి నివేదికను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1969 తొలి దశ అప్పుడు ఏం జరిగిందో తెలియదని 2001 మలిదశ ఉద్యమము ప్రారంభ క్రమంలో యూనివర్సిటిలో ఉన్నత విద్య కోసం అభ్యసిస్తున్న సమయంలో నాటి తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం నుండి యూనివర్సిటీలలో విద్యార్థులను, ప్రొఫేసర్లను, అధ్యాపకులను వివిధ సంఘాల ప్రజలను సమీకరించి ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జిల్లాల వారిగా మండలాల వారిగా గ్రామాల వారిగా ప్రజలతో మమేకమై ప్రజలను చైతన్యం చేసి 1969లో తెలంగాణ రాలేదని 2001లో మలిదశ ఉద్యమం తీవ్రతరం చేస్తేనే తెలంగాణ వస్తదని ప్రజలను చైతన్య పరుస్తూ ఊరువాడ తిరిగి ప్రజలతో మమేకమై తెలంగాణ రాష్ట్రం కోసం ఉన్నత విద్యను ఉద్యోగులను త్యాగం చేసిన తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పాటుపడ్డామని ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉద్యమం ఉధృతమై రాష్ట్రం వచ్చిందని దీంతో తెలంగాణ ఉద్యమకారులు ఉన్నత విద్యను అభ్యాసించినటువంటి విద్యావంతుల సామాన్యుల జీవన విధానములు మార్పు వస్తుందని భావించామని అయితే గత 12 సంవత్సరాల పరిపాలించిన ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ సాధన కొరకు పనిచేసిన ఉద్యమకారులకు గుర్తింపు అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇస్తామని ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇట్లు నిర్మాణం చేపట్టిస్తామని హామి ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల ఊసే లేదని ఇకనైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల ఊసే లేదని ఇకనైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పంజాల వెంకట్‌గౌడ్, ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణ, తౌటు రమేష్, ఉద్యమకారుల ఐక్యవేదిక లీగల్ సెల్ నీలం శ్రీధర్‌రావు, జిల్లా బాధ్యులు సంగెం మహేందర్, నర్సంపేట డివిజన్ బాధ్యులు ఏరుకొండ సదానందం, నర్సంపేట మండల బాధ్యులు, కొర్రె గవర్‌సింగ్, చెన్నారావుపేట బాధ్యులు జాను, రవి, సుధాకర్ తదితతరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం



దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారస్తుల ప్రయోజనాలను కాపాడుతూ పేద ప్రజలను దగా చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామి పథకం నిధులు తగ్గిస్తూ పనిదినాలను తగ్గిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఉపాధి కల్పించే బాధ్యతను చెరువు పూడిక పనులు చేయకుండా నియంత్రణ విధించాలన్నారు. ఉపాది హామి పథకంకు నిధులను సరైన సమయంలో విడుదల చేయడం లేదన్నారు. పనిచేసిన కూలీలకు ప్రతి 15 రోజులకు ఓసారి చెల్లించాల్సిన కూలి డబ్బులు రెండు మూడు రోజులు అయినా రావడం లేదన్నారు. దేశంలో వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉందని సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని గట్టెక్కించడం కోసం డా.స్వామినాథన్ కమీషన్ చేసిన సిఫార్సులను అమలు చేయకుండా వ్యవసాయాన్ని కార్పోరేట్ వ్యాపారస్తులు స్వాధీనం చేసుకునే విధంగా చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పుచ్చకాయల నర్సింహారెడ్డి, రైతు సంఘం నాయకులు పల్లె నర్సింహారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, పాల్గొన్నారు.

## మనస్థాపం చెంది యువకుడు మృతి

నెక్కొండ, మే 11, ప్రభాతవార్త

మనస్థాపం చెందిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బట్టు అజయ్(21) అనే యువకుడు తల్లి చిన్నతనంలోనే మృతిచెందగా తాతయ్య నానమ్మల వద్ద పెరిగాడు ఈక్రమంలో నానమ్మ తాతయ్య తనను చిన్న చిన్న విషయాలకే మందలిస్తున్నారని జీవితంపై విరక్తి చెందిన క్షణికావేశంలో ఇంట్లో చీరెతో ఉరివేసుకొని మృతిచెందినట్లు మృతుని అక్క శిరిష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.మహేందర్ తెలిపారు.



## వికసించిన మే పుష్పం వికసించిన మే పుష్పం

నేరేడుచర్ల మే 11 ప్రభాతవార్త



మే నెలలో మాత్రమే వికసించే మే పుష్పం నేరేడుచర్లలో ఆదివారం వికసించింది, స్థానిక శ్రీ సాయి శ్రీనివాస అపార్ట్ మెంట్ లో నిమ్మగడ్డ సుబ్బారావు ,అన్నపూర్ణ గృహంలో పూల కుండీ లో పెంచుతున్న మొక్కకు మే పుష్పం వికసించింది, ఈ పుష్పాన్ని పరిసర ప్రాంత గృహస్తులు ఆసక్తిగా తిలకించారు, ఈ పూల కుండీలో ప్రతి సంవత్సరం మే పుష్పం వికసిస్తుందని గృహ యజమాని సుబ్బారావు తెలిపారు

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

హుజూర్ నగర్ టౌన్, మే 11, ప్రభాతవార్త :



శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరు ల దివ్య ఆశీస్సులతో ఏర్పడిన త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోదాడ హుజూర్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్ నగర్ పట్టణం లోని 8 వ వార్డు గోవిందాపురం వీధిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యా త్మిక గ్రంథాలు గురించి వివరించి జీవితం లో నిజమైన జ్ఞానమార్గం ను ఎంచుకోవాలని తెలపడం జరిగింది. పౌర్ణమి పూర్ణ దైవ జ్ఞానం కు గుర్తు గా ఉందని అమావాస్య అనేది అజ్ఞానం నకు గుర్త ని అందుకే ప్రతి ఒక్కరూ అజ్ఞానం నుండి వెలుగు వైపు అనగా దైవ జ్ఞానం వైపు గా అమావాస్య లోని అజ్ఞానం వదలి జ్ఞానం వైపు జీవన మార్గాన్ని మరల్చుకోవాలని కోరడం జరిగింది. అమావాస్య తిథి కి పౌర్ణమి తిథి కి మధ్యలో అష్టమి తిథి రోజున భగవంతుడు శ్రీ కృష్ణుడు జన్మించి జ్ఞానం, అజ్ఞానం లకు మధ్యలో వారధిలా కనిపిస్తున్నాడని కనుక పూర్తిగా శ్రీకృష్ణుడి ని విశ్వసిస్తే పౌర్ణమి వైపు నడచి జ్ఞానం లభిస్తుందన్నారు. భగవంతుడు శ్రీ కృష్ణుడిని, భగవద్గీత ను విశ్వసించక పోతే అమావాస్య వైపు అజ్ఞానం లో మునిగి మోక్షం పొంద లేరు అని వారికి తెలిపారు ఈ కార్యక్ర మంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ హుజూర్ నగర్ కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, చల్లా నరసింహారావు, ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, దైద శ్రీనివాస్, విజయ లు పాల్గొన్నారు.

## 255 వ రోజున అన్నదానం



నార్కట్‌పల్లిప్రభాతవార్త మే 11

మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 255 వ రోజున నార్కేట్ పల్లి వాస్తవ్యులు విజయ ట్రేడర్స్ నిర్వాహకులు రాదారపు రమేష్ విజయ పెళ్ళిరోజు సందర్భంగానిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేశారు.నార్కెట్‌పల్లిలో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వ హిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమంకు దాతలుసహాయ సహకా రాలు అందించాలని సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## గ్రామ దేవతల గుళ్ళకు విరాళం ఇచ్చిన చిరుమర్తి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 11




నార్కట్పల్లిలో పునర్‌నిర్మిస్తున్న గ్రామదేవతల ఆయాలు శ్రీ శ్రీ శ్రీ మారమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ గుడి, ఈ నాలుగు గుళ్ళ పునర్నిర్మాణం చివరి దశకు వచ్చింది. కొంత నిధుల కొరత ఉందని గ్రామ పెద్దలు నిర్మాణపు పనులకు సహాయం చేయమని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని కోరగా ఆయన తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు.కార్యక్రమంలో సామ కొండల్ రెడ్డి ,మీర్యాల రాములు, జెనిగా బిక్షం ,కొప్పు శ్రవణ్,దుబ్బాక శ్రీధర్ , కమ్మంపాటి రాములు, పుల్లెంల లింగాయ్య ,పుల్లెంల కృష్ణ ,ఐతరాజు రమేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

త్రిపురారం. ప్రభాతవార్త:





మండలములోని అప్పలమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల సూర్యా తండ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ శ్రీ భక్తాంజనే య స్వామి విగ్రహ, శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం కన్నుల పండగ గా, ఆనందోత్స వాల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 9 నుండి 11 వరకు నిర్వహించిన ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరుజయవీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఈ వేడుక ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని బంధుమిత్రుల రాకతో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలుకు సన్మానించారు. దాతల సహకారంతో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడి మాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, నాయకులు అనంతరెడ్డి, అంబటి సోమయ్య, మాజీ సర్పంచులు దానవత్ సుశీల్ నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు. కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.... మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామ పంచాయతీలోని లక్ష్మీ మ్మపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కంఠ మేశ్వర స్వామి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బు సిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు కనగంటి మారయ్య, అమరేందర్ రెడ్డి, జానయ్య గౌడ్, పరశురామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాం చందర్ నాయక్ ప్రత్యేక పూజలు... మండలంలోని సూర్యా తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ, శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ కల్పన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, మాజీ సర్పంచులు హనుమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి

త్రిపురారం. ప్రభాతవార్త.

శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి జన్మ నక్షత్ర సందర్భంగా నిర్వహించి జయంతి వేడుకలు ఆదివారం మండలం లోని పెద్ద దేవులపల్లి గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శోభాయమానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ నిర్వహకులు చారు గుండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జగన్మోహన్ చార్యుల పర్యవేక్షణలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణం లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బు సిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన దాతృత్వంతో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో య డవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, బుర్ర రామిరెడ్డి, కలగాని శ్రవణ్ కుమార్, పా క్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, గుండెబోయిన కోటేష్ యాదవ్, అంబటి రాము, గుండెబోయిన నగేష్ యాదవ్, రాజా రామ్ సింగ్, అంబటి వేణు, వనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని సూర్యా తండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ, శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.



# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**-రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్**

మిర్యాలగూడ, మే 11 ప్రభాతవార్త

కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానికసిపిఎం పార్టీ కార్యాలయంలో కార్మిక కర్షక రైతు కూలీ, వ్యవసాయ కూలీల, కార్మిక సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని,దాని ద్వారా కార్మిక సంక్షేమం నిర్వీర్యం అవుతుందన్నారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, సిఐటియుజిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, సీనియర్ నాయకులు జగదీష్‌చంద్ర, పాదూరి శశిధర్‌రెడ్డి, కెవిపిఎస్ నాయకులు రెమడాల పరుశురాములు, ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధన, యూటిఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్‌చారి, జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, పిల్లుట్ల సైదులు, రామారావు, సైదులు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



# పేదింటి వివాహా విందుకు బిఎల్ఆర్ బ్రదర్స్ చిరుకానుక

**-25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి**

మిర్యాలగూడ, మే 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డు సంతోష్‌నగర్‌కు చెందిన చాకలి నర్సింహ్మా-పద్మ దంపతుల కుమార్తెమంజుల వివాహానికి బిఎల్ఆర్ బ్రదర్స్ చిరుకానుక అందజేశారు. 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డిబిఎల్ఆర్ బ్రదర్స్ తరుపున 250మంది విందుకు సరిపోడా కిరాణా సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు సహాయం అందించడంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. కాలనీవాసులకు సహాయ సహకారాలుఅందజేస్తున్న గోదాల జానకీరామ్‌రెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,శ్రీనివాస్‌రాథోడ్, దేవ సైదిరెడ్డి, బాలరాజు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# టీడీపి సభ్యత్వాల అందచేత

మాడుగులపల్లి, మే 11ప్రభాతవార్త



మండలంలోని చెర్వుపల్లి గ్రామం లో తెలుదేశం పార్టీ (టీడీపి ) సభ్యత్వం పొందిన నాయకులకు, కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు తో పాటు, పార్టీ గుర్తింపు కార్డు లను టీడీపి మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ ఆధ్వర్యంలో, నల్లగొండ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ఎల్ వి యాదవ్ ల చేతుల మీదుగా అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం, అన్న నందమూరి తారక రామ రావు పెట్టిన పార్టీ అని రాబోయే రోజులలో తెలంగాణ లోను తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాట్లాడారు.

# అందాల పోటీలను విరమించుకోవాలి

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి**

మిర్యాలగూడ. మే 11 ప్రభాత వార్త

కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి అందాల పోటీలను విరమించు కోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె మిర్యా లగూడ లో మాట్లాడుతూ ఆడవాళ్ళ అర్ధనగ్న ప్రదర్శనలు చేసి రెవెన్యూ జనరేటింగ్ ప్రాజెక్ట్ అని దండోరా వేయడం సిగ్గు చేటన్నారు. అందాల ప్రదర్శన పేరుతో కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసు



కుంటున్నాయన్నారు. మహిళలను కించపరిచే విదంగా నాగార్జునసాగర్ బుద్ధవనంలో జరగనున్న ప్రపంచ సుందరి పోటీలను ఉపసంహరించుకోవాలని లేకుంటే తెలంగాణ సమాజం అడ్డుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ అధ్యక్షురాలు కౌసల్య కార్యదర్శి అరుణ మన్నెమ్మ కలమ్మ నిర్మల పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు కౌన్సిలింగ్

**-దామరచర్ల కళాశాల ప్రిన్సిపల్ స్వరూప**

మిర్యాలగూడ, మే 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2025-2026 విద్యా సంవత్సరానికిఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 15న బాలురుకు, 16న బాలికలకు మిర్యాలగూడ మండలం అవంతీపురంలోనిగురుకుల ప్రతిభాకళాశాలలో ఉదయం 11గంటలకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు దామరచర్ల కళాశాలప్రిన్సిపల్ స్వరూప తెలిపారు. ఆదివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, వృత్తి విద్యా కోర్సులందు ప్రవేశం పొందే విద్యార్థినీ, విద్యార్థులుతమ బదిలీ సర్టిఫికెట్‌తో పాటు, పదవ తరగతి పరీక్షల్లో సాధించిన మార్కుల మెమో, స్టడికండక్ట్ సర్టిఫికెట్లతోపాటు కుల, 2024-2025 సంవత్సరానికి సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాలను (గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతంలో రూ.2ల క్షలకుమించకుండా), ఆదార్ జిరాక్స్, క్రీడల ధృవీకరణ పత్రం,వికలాంగుల(సదరం) ధృవీకరణపత్రం, 3 కలర్‌ఫోటోలు, రెండు సెట్ల నకలు పత్రాలతో నిర్దేశిత ప్రదేశంలోనిర్ణీత హాజరుకావాలన్నారు

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, మే 11, ప్రభాతవార్త*

దేశంలో కార్పొరేట్ శక్తులకు, వ్యాపారులకు ఆదాయాన్ని ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మొదటి మహాసభ భారతం రాజేష్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా యల్క సోమ య్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ప్రస్తుతం 26.50లక్షల మంది కార్మికులు నమోదు చేసుకోగా అందులో కేవలం 14 లక్షల మంది కార్మికులు మాత్రమే సభ్యత్వాలు రెన్యువల్ చేసుకున్నారని, 6 లక్షల కోట్ల సెస్సు ప్రభుత్వానికి ఆదాయం వస్తుండగా కార్మికులకు ఇచ్చింది కేవలం 1500 కోట్లు మాత్రమే అన్నారు. ప్రభుత్వం కార్మికుల నోట్లో మట్టి కొట్టి 2554 కోట్ల కార్మిక నిధులు ఇతర పథకాలకు అక్రమంగా మళ్ళించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 201920 లో లేబర్ కోడ్ లను పార్లమెంట్లో కార్మికులకు వ్యతిరేకంగా అమలు చేసి కార్మికుల పొట్టలు కొడు తున్నారన్నారు. కార్మిక వర్గం వ్యతిరే కత తో అవి అమలు కాలేదని మరలా ప్రస్తుతం లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వం పై కార్మిక లోకం పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతుందన్నారు. దేశం లోని అన్ని కార్మిక సంఘాలు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయని నిర్మాణరంగ కార్మికులు పెద్ద ఎత్తున ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాముల ఉపేందర్ ఆధ్వర్యంలో పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . పట్టణ అధ్యక్షులు షేక్ నాగుల మీరా, ప్రధాన కార్యదర్శి దండిగల మల్లేష్ కోశాధికారి అమరబోయిన నాగేంద్రబాబు, ఉపా ధ్యక్షులు వై శ్రీను, సహాయ కార్యదర్శి గండు సతీష్, సభ్యులుగా కాసారపు నరేష్, కర్నే రవి, చక్రాల నాగేశ్వర రావు, కొత్తపల్లి శ్రీను, అనబ త్తుల శ్రీను, తురక నరేష్, షేక్ మున్నే ర్, ఇంటి నాగరాజు లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమము లో శేషు, దుండిగల నారా యణ, సీతారాములు నబి, షబ్బీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో సంక్షోభంలో కార్మిక రంగం

**20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి.**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్, మే 11, ప్రభాతవార్త*



భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన లో కార్మిక రంగం అనేక విధాలుగా సంక్షోభంలోకి నెట్టివేయ బడిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం పార్టీ భవనంలో జరిగిన విలేక రుల సమా వేశంలో ఆయన మాట్లాడా రు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ విధానాల వల్ల అన్ని రంగాలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉత్పన్నం అవుతుందన్నారు. దేశంలో కార్మికులు, రైతుల తో సహా 80 శాతం మంది ఆధారపడి ఉన్న ప్రధాన రంగా ల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పెట్టు బడిదారుల ప్రయోజనాలను కాపాడే విధంగా చట్టాలు అమలు చేస్తున్నార న్నారు. బిజెపి ప్రభుత్వం అధికారం లో కి రాకముందు వ్యవసాయ రంగంలో 52 శాతం మంది ప్రజలు జీవనం సాగిస్తుండగా ప్రస్తుతం 48 శాతం కు తగ్గిందన్నారు. నేడు దేశంలో వ్యవసా య రంగ పరిస్థితి రోజురోజు కు అద్వా నంగా తయారవుతుందని గ్రామీణ ప్రజలు వ్యవసాయ రంగాన్ని వదిలి పట్టణాలకు ఉపాధి,కూలి కోసం వలస బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాల ను రద్దుచేసి 12 గంటల పని విధానా న్ని అమలు చేసేందుకు సిద్ధమవుతు న్నారని అన్నారు. అడ్డు అదుపు లే కుండా పెరుగుతున్న ధరలను నియం త్రించకుండా, యువ తకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కృషి చేయ కుండా, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగుతుందని విమర్శించా రు. కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతి రేకిస్తూ ఈనెల 20న వివిధ ఐక్య కార్మి క సంఘాల ఆధ్వర్యం లో చేపడుతు న్న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.పహల్గాం ఉగ్రదాడి లో 28 మంది మృతి చెందిన దానికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ మీద చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దాడి తీవ్రవాదానికి సరైన గుణపాఠం అన్నారు. ఇరుదేశాల మధ్య యుద్ధం ముగిసినందున ఈనెల 12న జరిగే భారత్, పాక్ చర్చ ల్లో ఉగ్రవాద నిర్మూలనకు కఠినమైన నిర్ణయాలు జరిగే దిశగా చర్యలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఉగ్రవాదులకు నిలయం గా మారిన పాకిస్తాన్ పై !!అంతర్జాతీయ స్థాయిలో భారత్ మిత్ర దేశాలతో ఒత్తిడి తెచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,!! భూక్య పాండు నాయక్, వట్టెపు సైదులు,శీలం శ్రీను, బాలు నాయ క్, పి. వెంకటరెడ్డి మురళి, సైదులు, సోమయ్య, మల్ల య్య, శ్రీను, తిరుపతయ్య, తదితరు లు పాల్గొన్నారు.

# పెయింటింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

*గరిడేపల్లి,మే11, ప్రభాతవార్త :*

పెయింటింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పెయింటర్ వర్కర్ల యూనియన్ గరిడేపల్లి మండల అధ్యక్షులు దూరే వినోద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పెయింటర్ యూనియన్ వర్కర్ల సమావేశంలో ఆయనను మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయింటర్ల సమస్యలను సంఘం ఆధ్వర్యంలో పరిష్కరించుకునేందుకు ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీలో పెయింటర్స్ యూనియన్ ఉపాధ్యక్షునిగా మచ్చ హుస్సే న్,ప్రధాన కార్యదర్శిగా చింతమల్ల జయరాజ్,కోశాధికారిగా లతీఫ్ పాష,కమిటీ సభ్యులుగా లింగయ్య, వెంకటేష్, విజయ్, ప్రదీప్,రవి, మట్టయ్య, సతీష్,జానీ,పలువురుని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. పెయింటర్స్ వర్కర్స్ అందరికీ యూనియన్ మరియు హెల్త్ కార్డులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేటట్లు చేస్తానని,పెయింటింగ్ వర్కర్ల సమస్యల



పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి,ఎస్.కే రఫీ,తిరపయ్య,పిట్ట వెంకటేష్, నందిపాటి అరవింద్,బిల్ల రాము,అల్లంపల్లి శేఖర్,పిట్ట గోపి,రామంజి, శ్రీను,వెంకన్న, వీరస్వామి, మట్టయ్య, మురళి,వినోద్, వంశి,మహేష్,





## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక నిబంధనలతో లబ్ధిదారుల ఇక్కట్లు



*నేరేడుచర్ల మే 11 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కు ఆధారాలు చూపించలేనినిబంధనలతో లబ్ధిదారులు ఇక్కట్లకు గురవుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారుఆదివారం ఆయన పట్టణ సిపిఐ ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతు ఇండ్ల ఎంపికను మహిళల పేరుతో చేస్తున్నారని వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డుల వివరాలు కావాలని అడుగుతున్నారని 2006 సంవత్సరానికి ముందు ఆధార్ కార్డులు లేవని చనిపోయిన తల్లిదండ్రుల ఆధార్ కార్డులు ఎలా తెస్తారని ప్రశ్నించారు, ప్రభుత్వం లబ్ధిదారులు ఇవ్వలేని నిబంధనలను విధిస్తూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కోతలు విధించడానికెనని ఆరోపించారు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లను కేటాయిస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించిన గృహ నిర్మాణశాఖ మంత్రి, ఇళ్ల ఎంపికలో లేనిపోని నిబంధనలు పెడుతున్నారని, 400 నుంచి 600 చదరపు అడుగుల మేరకే ఇంటి నిర్మాణం జరపాలని అంతకుమించి నిర్మాణం చేపడితే అనర్హులు అని, నిర్ణయించడం ఇబ్బందికరమని ఎన్నికల సందర్భంగా మాత్రం ఖాళీ స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు 400 నుంచి 600 చదరపు అడుగుల మేరకే ఉండాలని నిర్ణయించడం సరైన పద్ధతి కాదు అని ఆయన అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తావని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు రాజకీయ జోక్యం చేసుకుంటున్నారని ఇది తగదు అని, అన్నారు, రాజకీయ జోక్యంలేకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలనికోరారుఈసమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, యువజన నాయకులు కొమ్రరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## నేడు పశ్య కన్నమ్మ సంతాపసభ

*హుజూర్ నగర్ టౌన్, మే 11, ప్రభాతవార్త :*



తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, దివంగత కామ్రేడ్ పశ్య కన్నమ్మ సంతాప సభ సోమవారం హుజూర్ నగర్ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యం లో నిర్వ హించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాము లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. గత నెల ఏప్రిల్ 30 న అనారోగ్య కారణాల తో మృతి చెందిన పశ్య కన్నమ్మ సంస్మరణ సభకు హుజూర్ నగర్ పట్టణం లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని ఈ సంతాప సభలో సిపిఐ జాతీయ కార్య దర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, తెలంగాణ ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు శ్రీనివాసరె డ్డిల తో పాటు సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు ఇతర పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ నాయకులు, కార్యకర్త లు పాల్గొని విజయవంతం చేయాల ని వారు కోరారు.

# గ్యాస్ సిలిండర్ బాధితులకు అండగా ఉంటాం: ఎంపి, ఎమ్మెల్యే భరోసా

*తల్లాడ, మే 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ సంఘటనలో చనిపోయిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హామీ ఇచ్చారు. ఆదివారం గుత్తికొండ వినోద్‌ను పరామర్శించిన అనంతరం నగదు



అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరం అని, ప్రతి ఒక్కరు గ్యాస్ సిలిండర్లపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని, గ్యాస్ కంపెనీతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, భాగం నీరజా చౌదరి, ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి శేఖర్, కాపా సుధాకర్, మీర్జా మైబు, గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, అడపా అనిల్ చౌదరి, గణేసుల రవి., గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎర్రి నరసింహారావు గుర్రం వెంకటేశ్వరరావు , భద్రయ్య, గోపాల్, చిన్న వీరభద్రం, వేణునాయక్, హుస్సేన్, జానిమియా, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## దళారీలకు ధాన్యం విక్రయించొద్దు



ఆలేరు, మే 11 ప్రభాతవార్త

దళారులకు దాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆర్డిఓ కృష్ణారెడ్డి రైతులను కోరారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఆలేరు ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ కృష్ణారెడ్డి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు...వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ పరిశీలించిన అనంతరం కృష్ణా రెడ్డి రైతులతో మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ధాన్యానికి మద్దతు ధర క్వింటాల్ కు రూ. 2320 ( ఏ గ్రేడ్), సాధారణ రకం వడ్లకు 2300 రూపాయలు పొందాలని కోరారు.ఆలేరు మండలములో మొత్తం 10 ధాన్యం కొనుగోలు కేంద్రాల(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 7, ఎఫ్. పి. ఓ 3 సెంటర్ల )ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తమ ధాన్యానికి మద్దతు ధరను పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా, సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. భద్రయ్య, ఏఈఓ శివకుమార్, పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి, చైర్మన్ , కార్తీక్ రెవెన్యూ సిబ్బంది ధాన్యం కొనగోలు కేంద్రం నిర్వాహకులు స్వామి, నందన్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా భానుచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మోటకొండూర్ మే 11 ప్రభాత వార్త

చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా ఆదివారం భువనగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు వారి నివాసంలోఘనంగా నిర్వహించారు అభిమానులు పెద్ద ఎత్తున వారి నివాసానికి తరలి వచ్చారు కేక్ కట్ చేశారు ఆయన అభిమానులు శాలువాతో సన్మానించి జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తన ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు యువతకు తన వంతు సాయం అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చామల ఉదయ్ చందర్ రెడ్డి, ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి ,చామల సురేష్ రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి

తల్లాడ, మే 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని నారాయణపురం, మల్లారం గ్రామాల్లో నూతన వధూవరులను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రామ సహాయం రఘు రామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వదించారు. నారాయణపురంలో, మల్లారంలో జరిగిన కార్యక్రమాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, ఎర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## రాజపేటలో హనుమాన్ భక్తులకు బిక్ష



రాజాపేట, మే 11 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు ఆదివారం మండలంలోని హనుమాన్ మాలాధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ బిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా సంధిల రామచందర్ గౌడ్, సంధిల భాస్కర్ గౌడ్, వాణి, సంజవి, భాగ్యరామ్, కుటుంబ సభ్యులు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాల ధారణ గురుస్వామి మంగళంపల్లి పరుశురాములు పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రజలు మాలాధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి నైవేద్యాన్ని సాంప్రదాయ బద్ధంగా తీసుకొచ్చి ప్రత్యేక భజనలు, పాటలతో నైవేద్యం ప్రసాదం సమర్పించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలాధారణ భక్తులు సుమారు మూడు గంటల పాటు భక్తి గీతాలను ఆలపించారు. భజన కార్యక్రమం సందర్భంగా గ్రామమంతా ఆంజనేయ స్వామి వారి నామస్మరణలతో మార్మోగింది. సందిల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు హనుమాన్ మాల ధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో 130 కి పైగా హనుమాన్ మాల ధారణ భక్తులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, యువజన విభాగ అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, చెల్మిడి వెంకటేష్, రాజయ్య, మహేందర్, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఉప్పల రమేష్, నంగునూరు రాజు, పెద్ది సంతోష్, బెజగం శేఖర్, ఉప్పల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. కార్యక్రమం సందర్భంగా సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులను ఆలయ పక్షాన ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత



రాజాపేట మే 11 ప్రభాతవార్త

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆదివారం ఆహ్వాన పత్రికను ఇంజ మహేష్ మాదిగ అందజేశారు. ఈనెల 21 బుధవారం బూడిద లక్ష్మి ౣ శ్రీనివాస్ ఏకైక పుత్రిక బూడిద దీపిక వివాహ మహోత్సవం ఉన్నందున.. వివాహ మహోత్సవానికి రావాలని, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక ను మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాస్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూడిద భాస్కర్, మంద భాను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలు.

ఆలేరు మే 11 ప్రభాతవార్త



హైదరాబాదు వరంగల్ జాతీయ రహదారిపై ఆలేరు శివారులో చౌదరి దాబా వద్ద రెండు ఆటోలు ఎదురెదుగా ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఆలేరు పోలీస్ ఎస్ హెచ్ ఓ ఎం. కొండల్ రావు తెలిపిన వివరాల ప్రకారం. కుందారం గ్రామానికి చెందిన చింత ప్రభాకర్, లక్ష్మి ౣ, అన్నపూర్ణమ్మ హైదరాబాదులో బంధువుల పెళ్లికి హాజరయ్యేందుకు ఆటోలో బయలు దేరారు. వీరి ఆటో ఆలేరు శివారులోని చౌదరి దాబా సమీపంలోకి చేరి క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ఆటో ఢీకొట్టింది ఈ సంఘటనలో ప్రభాకర్, లక్ష్మి ౣ, అన్నపూర్ణమ్మకు గాయాలు కాగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం జనగామ ఆసుపత్రికి తరలించారు. చింత వెంకటేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ హెచ్

## యాదగిరి గుట్ట వార్త



## మృతుని కుటుంబానికి పరమేష్ సాయం



రాజాపేట, మే 11 ప్రభాతవార్త

బేగంపేట గ్రామానికి చెందిన పోకల మల్లయ్య మరణించగా కుటుంబానికి ఆదివారం జెల్ల పరమేష్ యువసేన తరపున 6500 విలువ చేసే నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు కొండల్ రెడ్డి, ,జెల్ల కర్ణకార్ ,, నగేష్, ఉప్పలయ్య, పులి సత్తయ్య ,నీలా బాలయ్య,వంశీ,సంతోష్ రెడ్డి,నాగరాజు గణేష్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## రఘునాథపురం ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక



రాజాపేట, మే 11 ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాజాపేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రఘునాథపూర్ గ్రామంలో ఏబీవీపీ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బండి కింది అరవింద్ గౌడ్ పాల్గొన్నారు. అరవింద్ గౌడ్ మాట్లాడుతూ ఏబీవీపీ అంటే విద్యార్థి పరిషతే కాదని, దేశం కోసం ధర్మం కోసం పోరాడే సంస్థ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. రఘునాథపురం ఎబివిపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బత్తిని లక్ష ్మణ్, జాయింట్ సెక్రటరీగా యుగేందర్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా కార్తీక్, ఓఎస్ఎఫ్డి కన్వీనర్ గా వినయ్ కుమార్, సందీప్ గణేష్, దుర్గాప్రసాద్, శివ సాయి, మహేష్ ప్రేమ్, అర్జున్ బాలు, రాము లను ఎన్నుకున్నారు. రఘునాథపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష ్మణ్ మాట్లాడుతూ తనకు గ్రామ శాఖ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అరవింద్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.



## ఇండియన్ ఆర్మీకి మద్దతుగా ఆలయాల్లో పూజలు

రాజాపేట, మే 11 ప్రభాతవార్త

ఇండియా పాకిస్థాన్ ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇండియన్ ఆర్మీ కి మరింత శక్తి చేకూరాలని శక్తి చేకూరి శత్రు నాశనం చేయాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ఆదివారం పాముకుంట గ్రామంలో వీరభద్ర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాకల్ల నవీన్ , గొడుగు రాజు, లీలం సాగర్, బత్తిని వర్షిత్, నాయిని ప్రశాంత్, బత్తిని గణేష్ పాల్గొన్నారు. రఘునాథ్ పురం గ్రామంలో లక్ష్మీ ౣనరసింహస్వామి జయంతి సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గ్రామ ప్రజలు, భక్తులు భారతదేశము శాంతితో సౌక్యాలతో విశ్వ గురువుగా ఎదగాలని ,యుద్ధంలో విజయం సాధించాలని , సనాతన ధర్మం విశ్వవ్యాప్తంగా వర్ధిల్లాలని ,వీర జవానులకు జయము కలిగాలని, ప్రజా పాలకులు ధర్మ స్థాపన చేస్తూ పరిపాలించాలని ,

# ఎప్ సెట్ ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రభంజనం

### రాష్ట్రస్థాయిలో 141వ ర్యాంక్ సాధించిన కె.ఉజ్వన్



*సూర్యాపేట టౌన్, మే 11, ప్రభాతవార్త:*

ఆదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎప్ సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కె.ఉజ్వన్ 141వ ర్యాంక్, జి.తేజశ్రీ 266వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు సిహెచ్.హన్షిత శ్రీ 695వ ర్యాంక్, టి.అమూల్య 913వ ర్యాంక్, బి.లాస్య 917వ ర్యాంక్, పి.అమిత్ సూర్య 1948, బి.శివమణి 2270, డి జగదీష్ రాజు 2935, వై.ప్రదీప్ 3364, కె.సాయి నందన్ 3977, జి.నవదీప్ రెడ్డి 4003, సిహెచ్.కుశల్ రాజు 5044, సిహెచ్.అక్షయ భారతి 5583, కె.యామిని 5823, ఎం.హన్సిని 5843, వి.బిందుమాధవి 6002, ఎస్.నక్షత్ర 6630, కె.పవన్ కుమార్ 7280, జి.సాయిరాం 8325, ఆర్.ప్రియదర్శిని 8328, ఎం.సాద్విక 8361, సిహెచ్.వైశాలిని 8449, జె.కీర్తన 8989, ఎ.కిషోర్ 9502వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. మొత్తం 160 మంది ఎంపీసీ విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా వీరిలో 1000లోపు 5గురు, 5 వేల లోపు 11 మంది, 10వేల లోపు 24 మంది, 25 వేల లోపు 53 మంది విద్యార్థులు ర్యాంకులను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికోద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. రైతాంగం పోరాటం సందర్భంగా ఇచ్చిన ఈ ఒక్క హామీని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. స్వామినాథన్ సిఫారసులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి రోజురోజుకు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. రెండు పూటలా ఉపాధి కార్మికులు హాజరు వేయాలని నిబంధన మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చేశారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలన్నారు. కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు ఏకలక్ష్మి, ఐ.జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, తెలంగాణ రైతు జిల్లా ఉపాధ్యక్షులు దేవర వెంకటరెడ్డి, ఎన్ పి ఆర్ డి జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపంగా నరసయ్య పాల్గొన్నారు.

## యోగ తప్పనిసరిగా నేర్చుకోవాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు యోగ తప్పనిసరిగా నేర్చుకోవాలని సూర్యాపేట జిల్లా బ్రాహ్మణ సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టెకోల పూర్ణచంద్రరావు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో వేసవి సెలవుల్లో భాగంగా సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు వాడపాపిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు గత 18 రోజులుగా ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆదివారం ముగింపు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు సైనస్, ఆస్తమా , ఆయాసం వంటి జబ్బులతో బాధపడుతున్నారని,వీరికి యోగా ద్వారా శ్వాసకు సంబంధించినటువంటి ప్రాణాయామములు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి మీ పిల్లలు యోగ నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. యోగా వలన ఆత్మవిశ్వాసం తో పాటు గౌరవాన్ని పెంచుతుందని, యోగాసనాలు, ప్రాణాయామముల ద్వారా మీ పిల్లలకు శక్తితో పాటు ఓర్పు, శరీరానికి మానసిక ఉత్సాహం పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యోగ ద్వారా విద్యార్థులకు మెదడు ద్వారా జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లెడ సుదర్శన్ రెడ్డి, గోరంట్ల శ్రీనివాస్,ఎస్ నాగరాజు,దివ్య రెడ్డి, సిహెచ్ .సుజాత, ధనలక్ష్మి ఐ.మమత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*రామన్నపేట, మే11 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కోనూరు యాదయ్య గౌడ్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న దేవగౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులు సేకరించిన లక్ష నాలుగు వేల ఐదు రూపాయలను ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు కుల సంఘ బాధ్యులు అందజేశారు. ఈ సందర్భంగా దంతూరి నరసింహా గౌడ్ మాట్లాడుతూ నిరుపేద యాదయ్య గౌడ్ కుటుంబాన్ని ఆదుకో దలిచిన వారు 9849 897736 నెంబర్కు గూగుల్ పే గాని, ఫోన్ పే గాని తోచిన సహాయాన్ని అందించి వారికి ఆర్థికంగా సహాయం అందించాలని కోరారు.




## ఎప్ సెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ప్రతిభ కళాశాల విద్యార్థులు

*సూర్యాపేట టౌన్, మే 11, ప్రభాతవార్త:*



ఆదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కె.వెంకట రెడ్డి, ప్రిన్సిపాల్ కె.సత్యంబాబు తెలిపారు.ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎప్ సెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2799వ ర్యాంక్ సాధించిన ఆ కళాశాల స్టూడెంట్ కె.అక్షయను అభినందించి మాట్లాడారు.తమ కళాశాల విద్యార్థులు 9 మంది పదివేల లోపు ర్యాంకులను సాధించినట్లు తెలిపారు.ఇంటర్ వార్షిక పరీక్షా ఫలితాలతో పాటు ఎంట్రెన్స్ టెస్టులలో కూడా తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నట్లు తెలిపారు.ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రచారం

*మోతె..మే 11 ప్రభాత వార్త..*



మాదక ద్రవ్యాల వినియోగం తో కలిగే చెడు పరిణామాలను వినూత్న రీతిలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలము లోని మామిళ్లగూడెం గ్రామంలోని వారాంతపు సంతలో ప్రచారం నిర్వహించారు. యువత డ్రగ్స్ కు బానిస కావద్దని, డ్రగ్స్ వద్దు.. ప్రాణమే ముద్దు, డ్రగ్స్ ని తరిమేద్దాం. విజయాన్ని సాధిద్దాం అని ప్రచారం చేస్తున్నారు.

## ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మెట్టు సాయిని సన్మానించిన హనుమంతు

*రామన్నపేట, మే11 ప్రభాతవార్త*


మండలం కేంద్రంలో నూతనంగా నిర్మించినబీరప్ప గుడిని ఆదివారం సందర్శించిన తెలంగాణ ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను రామన్నపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కందుల హనుమంతు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్, మత్స్య కారుల సమస్యలను వారు ఎదుర్కొంటున్న వివరాలను రాష్ట్ర చైర్మన్ సాయికుమార్ కు విన్నవించగా అనంతరం సానుకూలంగా స్పందించిన చైర్మన్ సాయికుమార్ తప్పనిసరిగా తాను పరిష్కరిస్తామని హామీని ఇచ్చినట్లు హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొల్ల వెంకన్న జవాజి శ్రీకాంత్ సాదుల యాదగిరి సైదులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి




*గట్టుప్పల్,11మే,(ప్రభాతవార్త):*
బిజెపి నాయకత్వంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికవర్గం,రైతాంగం పెద్ద ఎత్తున్న సిద్ధం కావాలని రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గట్టుప్పల మండల కేంద్రంలో ఆదివారం సమ్మె గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక హక్కులను కాలరాస్తుందని,వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షభంలోకి నెట్టిందని, ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదలపొట్టకొడుతుందని విమర్శించారు.ధరలు, నిరుద్యోగం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ పెట్టుబడిదారులకు అమ్ముతుందని ఆంధోళన వ్యక్తం చేశారు.మతం పేదుతో ప్రజలమధ్య విద్వేష రాజకీయాలు చేస్తూ సమస్యలను పక్కతోవ పట్టిస్తూ కాలం గడుపుతుందని ఎద్దేవా చేశారు.ఈ విధానాలను ప్రతిఘటించడం కోసమే కార్మికవర్గం,రైతాంగా 145కోట్ల ప్రజల ప్రయోజనాలకోసం జరుగుతున్న ఈ పోరాటంలో రైతాంగ,కార్మిక వర్గం,ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని,పెద్దగాని నరసింహ,కర్నాటి యాదయ్య,దుబ్బాక సాయిలు,ఖమ్మ పెద్దయాదయ్య,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకంలో సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలి



*గట్టుప్పల్,11మే,(ప్రభాతవార్త):*
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామనే ప్రకటనను బహుజన సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొట్ట శివన్న తీవ్రంగా ఖండించారు.గత ప్రభుత్వ విధానాలతో యువత విసిగిపోయిందని,అందుకే ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసువచ్చారని,కానీ ఇప్పుడు కూడా అదేతీరును కొనసాగిస్తే యువత నొచ్చుకుంటుందని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ ఎంబిసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత స్వయం ఉపాధికోసం ధరఖాస్తు చేసుకున్నారని,ప్రభుత్వం ప్రకటించిన 6వేల కోట్ల రూపాయల నిధుల ప్రకారం 5లక్షల మందికి ఉపాధి కల్పించాలని నిర్దేశించిందన్నారు. ధరఖాస్తుల ప్రక్రియలో 16లక్షలమంది యువత పాల్గొనగా,ఇప్పుడు సిబిల్ స్కోర్ ఉన్నవారికే ప్రయోజనం వర్తిస్తుందని చెప్పడం అన్యాయమన్నారు.నిరుపేద యువతకు ఇది నోట్లో మట్టికొట్టడం లాంటిదేనని,లబ్దిదారుల ఎంపికకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పథకాన్ని అమలు చేయాలని శివన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలాంటి నిర్ణయాలు కొనసాగితే యువత ఆగ్రహం ప్రభుత్వానికి శాపంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీలకు పూర్తి న్యాయం జరగాలంటే బహుజన సమాజ్ పార్టీనే అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## వల్లపు మల్లేష్ అనుమానాస్పదంగా మృతి

*గట్టుప్పల్,11మే,(ప్రభాతవార్త):*
నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నెకు చెందిన వల్లపు మల్లేష్ (35) తన నివాసంలో మృతదేహంగా కనిపించాడు.ఈ ఘటన అనుమానాస్పదంగా ఉందని మృతుని తల్లి ఆవేధన వ్యక్తం చేశారు.మృతుని తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా ధ్వజారోహణ వేడుక

*గూడూరు, మే 11, (ప్రభాతవా*
గూడూరులోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో కొనసాగుతున్న వర్షిత బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి ధ్వజారోహణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈనెల 8 నుంచి అధ్యయన ఉత్సవాలతో ప్రారంభమైన వేడుకలు మూడు రోజులపాటు దివ్య ప్రబంధ పారాయణంతో కొనసాగాగా ఆదివారం రాత్రి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వక్సేనారాధన నిర్వహించి పుట్ట బంగారాన్ని ఆలయానికి తరలించి యాగశాలలో అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజ పటారోహణ సందర్భంగా గరుడ ముద్ద వేడుకను కూడా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యులతోపాటు ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకుల బృందం ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతోపాటు లక్ష్మీ నారాయణ స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

### డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్

*సూర్యాపేట టౌన్, మే 11, (ప్రభాతవార్త):*



పట్టణ,పరిసర ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు సేవ చేయడమే మన అమ్మ హాస్పిటల్ లక్ష్యమని మన అమ్మ హాస్పిటల్ ఎండీ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 44వ వార్డులో నూతనంగా నిర్మించిన వారి స్వంత భవనంలో మన అమ్మ హాస్పిటల్ ను డాక్టర్ సుధీర్ కుమార్ తల్లిదండ్రులు దాచేపలి లక్ష్మ అంజయ్య చేతుల మీదుగా ప్రారంభ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మన అమ్మ హాస్పిటల్ ను ఆదరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా నిర్మించుకున్న భవనంలో మన అమ్మ హాస్పిటల్ ను తన తల్లిదండ్రులు, గురువులు, తనకు సహకరించిన వారందరి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు.పేద మధ్యతరగతి ప్రజలకు తమ హాస్పిటల్ నందు తక్కువ ఖర్చుతో అత్యాధునిక ఆర్థోపెడిక్ సర్జన్ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు తాము అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.మాతృ దినోత్సవ సందర్భంగా అమ్మలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, పోతు భాస్కర్, జుట్టుకొండ సత్యనారాయణ, తూముల భుజంగరావు, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హర్ష, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ ఆనంద్ దాంగే, జిల్లా ప్రసాద్, జితేందర్, శ్రీనివాస్, ఉపేందర్, శ్రీనివాస్, ప్రసన్న, ఎగ్గడి శ్రీనివాస్, అంజయ్య, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎఫ్‌సెట్ ఫలితాల్లో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ

*మిర్యాలగూడ మే 11 ప్రభాతవార్త*





తెలంగాణ ప్రభుత్వం ఆదివారం వెల్లడించిన ఎఫ్‌సెట్ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాలవిద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ప్రతిభచాటారు. ఇంజనీరింగ్ విభాగంలో సంధ్రాల పావని-(2524ఎఫ్01077)-5068ర్యాంక్, ఎన్.అశ్విత-(2525జి04047)-1089ర్యాంక్, వి.నిత్య-(2524ఎఫ్01110)-12618ర్యాంక్, ఎం.హాసిత-(2525జి01032)18397 ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో జుహా అంజుమ్-(2511డి04085)-3315 ర్యాంక్, షాహిస్తా అంజుమ్(2512ఎఫ్01120) 11748 ర్యాంక్‌లు సాధించగా మరో 20 మంది విద్యార్థులు 30 వేల లోపు ర్యాంకులతో టాప్ 10 ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్,డైరెక్టర్లు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, పిఎల్ఎన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చైతన్య, ఆనంద్‌లు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి వల్లబ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు


*నిడమనూరు ప్రభాతవార్త మే11*



నిడమనూరు మండలంలో ని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో తుమ్మడం గ్రామానికి చెందిన రాష్ట్ర యూత్ కార్యదర్శి ఎడవల్లి వల్లబ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డెలికేట్ సభ్యులు ముంగి శివ మారయ్య, మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య, మాజీ ఎంపీటీసీ మంజుల శ్రీనివాస్, నాయకులు చరక శ్రీను, నిడమనూరు చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య, నాయకులు ఆర్ కృష్ణ, యాదగిరి, మర్రి శ్రీను జానీ పాషా, పోలే రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన జగదీశ్వర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి,11మే,(ప్రభాతవార్త):*
కొండమల్లేపల్లి మండలంలోని గుడితండాకు చెందిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ కుమారుడు అఖిల్ బాబు లావణ్యల వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆదివారం గుడి తండాలో వారి స్వగృహంలో జరిగిన వ్రతం కార్యక్రమానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి,నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డిలు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్‌పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు, లేకుండా నడిపిస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్ చర్యలు తీసుకోవాలి

*సూర్యాపేట టౌన్, మే 11, ప్రభాతవార్త:*

ఆదివారం తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలోసూర్యాపేట జిల్లా కేంద్రం లోమహర్షి డిగ్రీ కళాశాల లో"పేద ప్రజల ఆరోగ్యం నకిలీ డాక్టర్స్ ప్రభుత్వ వైఖరి" అంశం పైరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిటం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు వహించి మాట్లాడుతూసూర్యాపేట జిల్లా కేంద్రం లో అనుమతులు, అర్హతలు లేకుండా కొంతమంది ప్రయివేట్ హాస్పిటల్స్ , స్కానింగ్ సెంటర్ లు నడిపిస్తున్నారని, గత 10 రోజుల క్రితం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుల బృందం ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంలో కొన్ని హాస్పిటల్స్ లో అర్హతలు లేకుండానే , ఆసుపత్రి రిజిస్ట్రేషన్, డాక్టర్ ప్రాక్టీస్ కు సంబందించిన చట్టాలు ఉల్లంగిస్తు హాస్పిటల్స్ నడిపిస్తున్నారని ప్రకటించినప్పటికి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోక పోవడం తో తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో ఈనెల రెండో తేదీన సూర్యాపేట కలెక్టరేట్ లో అనుమతులు అర్హతలు లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్, ఆపిల్ స్కాన్ సెంటర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు.అన్ని ప్రముఖ దిన పత్రిక లలో ప్రచురితం కావడం తో ఈనెల 3న డిఎంహెచ్ఓ అర్హతలు లేని ప్రయివేటు హాస్పిటల్ కి షోకాజ్ నోటిస్ లు ఇచ్చామని, వారం రోజులలో సరి అయిన ధ్రువ పత్రాలు చూపని యెడల సిజ్ చేస్తాం అని ప్రకటించి వారం అయినప్పటికి ఏమి చర్యలు చేపట్టలేదని అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రం లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోక పోయిన, రెన్యూవల్ చేసుకోక పోయిన, అర్హతలు లేకపోయిన కూడా ఆసుపత్రి రిజిస్ట్రేషన్, డాక్టర్ ప్రాక్టీస్ కు సంబందించిన చట్టాలు ఎన్ ఎం సి చట్టం 2019 ఉల్లంగించి, పీసీ పిఎన్డిటి చట్టం (1994) అతిక్రమించి,నకిలీ డిగ్రీ లు వాడటం, అర్హతలపై అబద్దాలు చెప్పటం, మోసం చేయడం జరిగింది అని ఆరోపించారు.అర్హతలు లేకున్నా సరి అయిన దృవ పత్రలు లేకున్నా, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ లేకున్నా కూడా కొన్ని ప్రయివేటు హాస్పిటల్ లు, ఆపిల్ స్కాన్ సెంటర్ కి డిఎంహెచ్వో అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. అనుమతులు ఇవ్వడమే కాకుండా రెన్యూవల్ సైతం చేసారని, పిసిపి ఎన్ డి టి చట్టం ప్రకారం సరి అయిన డాక్టర్ సర్టిఫికెట్ లు నిర్ధారంచకుండా స్కాన్ సెంటర్ కి అనుమతి ఇవ్వడం ఆరోగ్య శాఖ అధికారుల బాధ్యతల ఉల్లంగనే అని స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) పై విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం సేవా బాధ్యత నుండి తప్పించుకుని వైద్య రంగాన్ని విస్మరించింది అన్నారు. ప్రజలు విద్యా వైద్యం మీదనే తమ సంపదన లో ఎక్కువ భాగం ఖర్చు పెడుతున్నారని అన్నారు.నాణ్యమైన విద్యా, వైద్యం ప్రభుత్వాలు అందించాలని డిమాండ్ చేసారు.సూర్యాపేట మెడికల్ మాఫియా పై రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు చేసి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుదాం అన్నారు.మాస్ లైన్ (ప్రజా పందా ) పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ పేదవాడికి వైద్యం అందని ద్రాక్ష లాగే మిగిలి పోయిన్ది అన్నారు.మెడికల్ మాఫియా పై, డిఎంహెచ్ఓ



విధుల పట్ల నిరక్ష ్య వైఖరి పై సమిష్టి పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చారు. సత్వరమే సూర్యాపేట డిఎంహెచ్ఓ కోట చలం ని విధుల నుండి తోలగించాలని డిమాండ్ చేసారు.డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కోకన్వీనర్లింగయ్య మాట్లాడుతూ నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోవాలని, డీఎంహెచ్ఓ ను సస్పెండ్ చేసి విచారణ చేపట్టి నకిలీ డాక్టర్లు, రేడియాలజిస్టులపై చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతువిద్యా, వైద్యం సూర్యాపేట జిల్లా లో దుర్భర పరిస్థితి లో ఉంది అని, విద్యా, వైద్యానికి లక్షల రూపాయలు ఖర్చులు అవుతున్నాయని, విద్యా వైద్యం వ్యాపారం అయి పోయాయాని, సామాన్యలకు అందుబాటులో లేకుండా పోయాయాని, సూర్యాపేట జిల్లా లో నాణ్యమైన విద్యావైద్యం అందే వరకు జరిగే పోరాటం లో జర్నలిస్ట్ లు పూర్తి సహకారం అందించి, ప్రత్యక్ష పోరాటం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మద్దత్తు ఉంటుంది అని అన్నారు.పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ అన్ని ప్రయివేటు హాస్పిటల్, ల్యాబ్ లలో ఇష్టం వచ్చినట్టు ఫిజులు వసులు చేస్తున్నారని, ప్రభుత్వం ఈ దోపిడీ వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని, కొంతమంది ప్రభుత్వ వైద్యలు సైతం ప్రయివేటు హాస్పిటల్ లలో పని చేస్తున్నారాని అన్నారు.డిఎంహెచ్ఓ పై విచారణ జరపాలని కోరారు.బీసీ విద్యార్థి సంఘము రాష్ట్ర కన్వీనర్ వీర బోయిన లింగయ్య మాట్లాడుతూ అనుమతులు, అర్హతలు లేకుండా నడుస్తున్న ప్రయివేట్ హాస్పిటల్స్ పై, ల్యాబ్ లపై చర్యలు తీసుకోవాలని, డీఎంహెచ్ఓ పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి నరేష్ మాట్లాడుతూ అర్హతలు లేకుండా వైద్యం చేయడం హత్య తో సమానం అని, అర్హతలు లేకుండా ప్రాక్టీస్ చేస్తున్నా వారి, వారికి సహకారం అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర నాయకులు బాసిపంగు సునీల్, తెలంగాణ యువజన సంఘము జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్, అడ్వకేట్ అశోక్, కరీం, తెలంగాణ జన సమితి నాయకుడు గట్ల రామ శంకర్, టి ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్, గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు దారావత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగా సంతోష్ రెడ్డి, దారావత్ నాగేశ్వర్ నాయక్, చామకురా మహేందర్, తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వద్దు

## మే 14వ తేదీన కలెక్టరేట్ ధర్నాసిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*మే 11, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్*

:మధ్యాహ్న భోజన పథకాన్ని హనుమకొండ జిల్లాలో అక్షయపాత్రకు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్ణయించడాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండలో కే. శాంత అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొని రాగుల రమేష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకి భోజనాన్ని వండి పెడుతూ ఉన్నారని అలాంటిది మధ్యాహ్న భోజన కార్మికులను కాదని జిల్లాలో అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు భోజనాన్ని అందించాలని నిర్ణయించడం కార్మికులను రోడ్డుమీద పడేయడమే అని అన్నారు. ఏండ్ల తరబడి బిల్లులు, వేతనాలు వచ్చినా రాకపోయినా వంట చేస్తున్న కార్మికుల పట్ల అధికారుల నిర్ణయం సరైంది కాదని తక్షణమే ఆ ఆలోచనను విరమించుకొని మధ్యాహ్న భోజన కార్మికులకి ఉద్యోగ భద్రత కల్పించాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. అధికారుల నిర్ణయాన్ని నిరసిస్తూ రేపు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులను, కలుస్తామని మే 14వ తేదీన హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.ఒక ప్రక్కన కనీస వేతనాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ను పెంచాలని ఆందోళన పోరాటాలు చేస్తుంటే అధికారులు కార్మికుల పొట్ట కొట్టే నిర్ణయాలు చేయడం సరికాదని ఆయన సూచించారు పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని వేడివేడిగా వండి పెడుతున్న కార్మికుల పట్ల అధికారుల నిర్ణయం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిడిగొండ రజిత యూనియన్ నాయకులు సక్కుబాయి కే.కవిత, స్వప్న, రాణి, విజయ, శారద, వసుంధర,తస్లీమ్,సరిత, రజిత తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*పరకాల మే 11 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. పరకాల మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు 9 లక్షల 36 వేలు, పరకాల పట్టణానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు 12 లక్షల 16వేల 500రూ, నడికూడ మండలానికి చెందిన 65 మంది లబ్ధిదారులకు 23 లక్షల 30 వేలు, ఆత్మకూరు మండలం చెందిన 43 మందికి 15 లక్షల 13వేల 500 రూ, దామెర మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 10 లక్షల 83వేల 500రూ విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష ్యంగా పని చేస్తుందని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రైతు బీమా ద్వారా 7.10 కోట్లు ఎల్ వో సి ద్వారా 1.72 కోట్లు, సీఎంఆర్ఎస్ ద్వారా 5.66 కోట్లు, కళ్యాణ లక్ష్మి ్మ ద్వారా 17.21 కోట్లు,11.60 కోట్ల వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు 205.75 కోట్లు, శ్రీనిధి ద్వారా 15.28 కోట్లు రైతు రుణమాఫీ 198.76 కోట్లు తదితర సంక్షేమ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడినారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దళిత కాలనీలపై వివక్ష తగదుడ్రైనేజీ నిర్వాహణలేక ప్రజల అవస్థలు



*.హసన్ పర్తి, మే 11, ప్రభాతవార్త.*

హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో బతుకమ్మ కాలనీ2 లో సిసి రోడ్డు వేసి సుమారుగా 5 సంవత్సరములు కావస్తున్న మురికి కాలువలు వెయ్యని కారణం గా కాలనీలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంధని బహుజన దళిత ఫ్రంట్ హనుమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ అన్నాడు .కాలనీ వాసులతో కలసి పలు డ్రైనేజీలను పరిశీలించిన ఆయన , స్టానిక కార్పొరేటర్ కు పలు మార్లు వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నా ఫలితం లేదు అని అన్నారు. ధలిత కాలనీలాలో సీసీ రోడ్డు లు వేసి డ్రినేగి కాలువలు తియ్యక పోవడం వల్ల కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,మోరీలు లేక ఇంటికో గుంత తీస్తే వాటి నుండి వచ్చే ధుర్వాసన,ధోమల వల్ల అనారోగ్యం పాలవుతున్నరని తేలిపారు. అలాగే ధళిత కాలనీ లకు చెత్త బండి వచ్చిన ధాకలా లేధన్నారు.65వ డివిజన్ కార్పొరేటర్ దివ్యరాణి రాజు నాయక్ గారు ఈ డ్రైనేజీ కలువల సమస్యలు తక్షమే పరిష్కరించలని,అలగే వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఈ సమస్యల పై దృష్టి సాధించాలని బి డి ఎఫ్ డిమాండ్ చేస్తుందని తెలిపాడు.ఈ కార్యక్రమంలో నేస్తం యుత్ అధ్యక్షుడు సిహెచ్.రాజశేఖర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మినర్సింహస్వామి జయంతి ఉత్సవం

## వైభవంగా శ్రీలక్ష్మినర్సింహస్వామి జయంతి ఉత్సవం

మెళ్లచెరువు మే 11 ప్రభాతవార్త





స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మినర్సింహస్వామివారి సన్నిధిన ఆదివారం జయంతి ఉత్సవ కా ర్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీవిశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళహారతులు, హోమములు, పూర్ణాహుతి, దైవనామస్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసియు న్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శ్రీలక్ష్మినర్సింహస్వామివారి జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్య లు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వాసుదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు.

# ఘనంగా లక్ష్మినర్సింహ్మ స్వామి కళ్యాణ మహోత్సవం

## -ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మే 11 ప్రభాతవార్త





మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలోని వాడపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి మహాక్షేత్రంలో ఆదివారం స్వామి వారి జన్మనక్షత్రం ఎందర్భంగా నిర్వహించినకళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)-మాధవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ కమిటి నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను అలయ మర్యాదలతో కుంభంతో స్వాగతం పలికి సాదరంగా అహ్వానించి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో ప్రాశిష్టత కలిగి అలయఅభివృద్దికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి గెస్ట్‌హౌస్‌ను సందర్శించిన జాయింట్ కలెక్టర్,ఏఎస్పీ

## వెల్లంకి గెస్ట్‌హౌస్‌ను సందర్శించిన జాయింట్ కలెక్టర్,ఏఎస్పీ

చింతపల్లి,11మే,ప్రభాతవార్త:



హైద్రాబాద్-నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారి పక్కన చింతపల్లి మండల పరిధిలోని వెంకటంపేట(తీదేడు) గ్రామ సమీపంలో రహదారి బంగ్లా పక్కనే ఉన్న వెల్లంకి ఫుడ్స్ గెస్ట్‌హౌస్‌ను ఆదివారం నల్లగొండ అడీషనల్ కలెక్టర్ నారాయణ అమిత్(ఎఫ్ఎసి), దేవరకొండ అడీషనల్ ఎస్పీ మౌనిక సందర్శించారు. హైద్రాబాద్ నగరంలో కొనసాగుతున్న ప్రపంచ అందాల పోటీలకు పాల్గొనేందుకు వచ్చిన ప్రపంచ దేశాల సుందరీమణులు సోమవారం నల్లగొండజిల్లా నాగార్జున సాగర్‌ను సందర్శించేందుకు వెళుతున్న తరుణంలో మండల కేంద్రంలో వెల్లంకి ఫుడ్స్ గెస్ట్‌హౌస్‌లో సేదతీరుతారనే సమాచారంతో గెస్ట్‌హౌస్ పరిసర ప్రాంతాలను సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అతిథులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. హైద్రాబాద్‌నుండి సాగర్ వెళ్లే మార్గంలో పూర్తిగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రహదారివెంట ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరువ తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. వారి వెంట ఆర్డీవో రమణరెడ్డి, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఎస్ఐ యాదయ్య, నల్లగొండ, దేవరకొండ ఎమ్మార్వోలు, అధికారులు ఉన్నారు.

# ఘనంగా సుదర్శన నారసింహ హోమం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం భారతదేశ సైన్యానికి మరియు కేంద్ర పాలకులకు మద్దతుగా శ్రీ లక్ష్మీ మ్రనరసింహస్వామి జయంతిని పురస్కరించుకొని శ్రీ సుదర్శన నారసింహ ఇష్టిని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆలయంలో ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారు తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సాయంత్రం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్టు వేణుగోపాలాచార్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి వై శ్రీనివాసరెడ్డి తెలిపారు. భక్తులు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొవాలని వారు కోరారు.

# టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా ఇంచార్జి నాతల రాంరెడ్డి

మోతె మే11 ప్రభాతర్త



టిడిపిబలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని టిడిపి జిల్లా ఇంచార్జి నాతల రాంరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మామిల్లగూడెం సుమంగలి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన టిడిపి సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని..ముందుగా పార్టి కార్యకర్తలతో కలిసి జెండాను ఆవిష్కరించి సమీక్ష సమావేశంలో మాట్లాడారు తెలంగాణ రాష్టంలో టీడీపీ బలపడుతుందని..పార్టి రథసారథి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణ రాష్టంలో ముందుకుపోతు వచ్చే ఎన్నికల్లో మా సత్తా చాటుతాము అన్నారు. ఎన్ని ఒడిదోడుకులు వచ్చిన పార్టి జెండాను ఒదిలిపెట్టేదే లేదని పార్టి కార్యకర్తలు అధైర్యపడొద్దని మంచి రోజులు వస్తాయని పట్టుదలతో పనిచేయాలని అన్నారు. అనంతరం మండల టిడిపి నూతన అధ్యక్షుడిగా కోడే వాసు ను ,ప్రధాన కార్యదర్శిగా అండెం సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆడక్ కమిటీ సభ్యులు సైదేశ్వర రావు, మాజీ జడ్పీటిసి బయ్యనారాయణ, నరసయ్య ,శోభన్, గురవయ్య వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు..

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

## .హెడ్మాస్టర్ మారెడ్డి నారాయణరెడ్డి

చింతపల్లి,11మే,ప్రభాతవార్త:

బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కుర్మపల్లి గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పురవీధులగుండా ర్యాలీ నిర్వహించి, తల్లిదండ్రులకు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రానున్న విద్యాసంవత్సరంలో గుణాత్మక విద్యను అందించేదిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జూన్ నుంచి ప్రారంభమయ్యే కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యాసౌకర్యాలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు .ఆదివారం ఉపాధిహామీ కూలీలు ఇంటివద్దనే ఉంటారనే ఉద్దేశంతో బడిబాట కార్యక్రమం నిర్వహించి 40మంది విద్యార్థుల తల్లిదండ్రులను కలవడం జరిగిందని తెలిపారు. వారు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని హామి ఇవ్వడం సంతోషాన్ని కలగజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

